ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
గురువారం 20 నవంబరు 2025



లెక్కే లేదు అమలు ఇంకెక్కడ?



- మొక్కుబడిగా వీధి కుక్కల బెడద నియంత్రణ
- 'స్థానిక'ంగా పక్కాగా లేని శునకాల లెక్క
- స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ అంతంత మాత్రమే..
- సుప్రీం గడువు దాటినా..కమిటీలతోనే సరి..
- అలసత్వం, ఆటంకాలు, నిధుల కొరత..



సత్తెనపల్లి: కుక్కకు వ్యాక్సిన్ వేస్తున్న పశు వైద్యుడు



సత్తెనపల్లిలో వ్యాక్సిన్ సెంటర్

తెనాలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో వీధి కుక్కలు ఇంకా రోడ్లపై గుంపులుగా చేరి మొరుగుతూనే ఉన్నాయి. జనం పిక్కల బలానికి పరీక్షలు పెడుతూనే ఉన్నాయి. కుక్కకాటుతో ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న వారి సంఖ్యలో పెద్దగా మార్పేమీ కనిపించడం లేదు. వీధి కుక్కల కారణంగా ఎవరి ప్రాణాలకు హాని కలగకూడదని, వాటి నియంత్రణ, జన సమూహాల్లో సంచారం లేకుండా చూడాలంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన రెండు వారాల గడువు పూర్తయిపోయింది. చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాల సీఎస్‌లనే బాధ్యులను చేస్తామని కూడా స్పష్టం చేసింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పరిశీలిస్తే.. ఒకటి, రెండు పురపాలికల్లో మినహా కుక్కల నియంత్రణకు తీసుకున్న చర్యలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. స్టెరిలైజేషన్, ఆహారం అందించేందుకు ఒక్కో వీధి కుక్కకు రూ.1,650 ఖర్చు చేయాలని, ప్రత్యేక కమిటీల సాయంతో వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలంటూ (మిగతా 8వ పేజీలో)



వీధి కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక శిక్షణ ఉన్న సిబ్బంది అన్ని మున్సిపాలిటీలకు అందుబాటులో లేరు. తెనాలి, పొన్నూరు, బాపట్ల, రేపల్లె పట్టణాల్లో వీధి కుక్కలను పట్టుకోవాలంటే మంగళగిరి ప్రాంతంలో ఉన్న కొద్దిమంది డాగ్ హ్యాండ్లర్లు, క్యాచర్లను ఆశ్రయించాలి. రాష్ట్ర మున్సిపల్ శాఖ శిక్షణ పొందిన డాగ్ క్యాచర్లను నియమించుకోవాలని ఆదేశాలిచ్చినా నియామకాలు జరగలేదు.

ఆపరేషన్లు చేశాక వీధి కుక్కలను కనీసం నాలుగు రోజులు అదే కేంద్రాల్లో సంరక్షించాల్సి ఉంది. కొన్ని మున్సిపాలిటీల్లో నిధుల కొరత ఉంటే, మరికొన్నింటిలో వాటికి వెచ్చించాల్సిన నిధులు మింగేసిన పరిస్థితి ఉంది. దీంతో కొన్ని కేంద్రాల్లో ఉంచిన కుక్కలు అక్కడే చనిపోయిన దారుణ పరిస్థితులూ ఉన్నాయి. ఇందుకోసం.. మున్సిపల్ సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ఆదేశించింది. ఏ మున్సిపాలిటీలోనూ నిధుల మిగులు లేవు.



వాట్సాప్‌తో కొనుగోళ్లు

- హాయ్ అంటే ఏఐ సహకారం
- సేకరణను సులభతరం చేసే దిశగా అడుగులు
- బాపట్ల, గుంటూరు జిల్లాల్లో కేంద్రాలు ప్రారంభం
- నెలాఖరు నుంచి పల్నాడు జిల్లాలో కొనుగోళ్లకు ఏర్పాట్లు

రైతుల కోసం వాట్సాప్ నెంబర్ 73373 59375

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

ధాన్యం కొనుగోళ్లను సులభతరం చేసే దిశగా ప్రభుత్వం సాంకేతిక సేవలను ఉపయోగించుకునే విధానానికి తెరతీసింది. రైతుల కోసం వాట్సాప్ నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. 7337359375 నంబరుకు హాయ్ అని మెసేజ్ పెడితే చాలు వెంటనే ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్ వాయిస్‌తో తదుపరి ప్రక్రియపై రైతులకు మార్గనిర్దేశనం చేస్తుంది. అన్నదాతలు వాట్సాప్ వేదికగా ఇచ్చే వివరాలతో కొనుగోలు స్లాట్ బుక్ కానుంది. వాట్సాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునే రైతుల ధాన్యాన్ని కొనుగోలు నుంచి వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవరకు సాంకేతిక బృందం పర్యవేక్షణ కొనసాగనున్నది. ఓ వైపు కొనుగోలు కేంద్రాలను తెరుస్తూనే, మరో వేదికగా వాట్సాప్ సేవలను కూడా రైతులకు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. మద్దతు ధరకు (మిగతా 6వ పేజీలో)

పల్నాడులో 286 కేంద్రాలు

ఈ నెలాఖరు నుంచి పల్నాడు జిల్లాలో ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 286 రైతు సేవా కేంద్రాల ద్వారా 40,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించనున్నారు. మూడు జిల్లాల పరిధిలోనూ గతేడాది ఖరీఫ్ సీజన్‌తో పోలిస్తే కొనుగోళ్ల లక్ష్యాన్ని దాదాపుగా రెట్టింపు చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గుంటూరులో లక్ష టన్నులు

గుంటూరు జిల్లాలో బుధవారం నుంచి కొనుగోళ్లకు శ్రీకారం చుట్టారు. తొలుత 5 రైతు సేవా క్లస్టర్లను ఓపెన్ చేసి, వారం వ్యవధిలో 45 క్లస్టర్లలో కొనుగోళ్లు జరిపేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో మొత్తం దిగుబడి దాదాపు మూడు లక్షల టన్నుల వరకు ఉంటుందనే అంచనాల నేపథ్యంలో లక్ష టన్నుల వరకు సేకరించేలా ప్రస్తుతం ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

శ్రీవారి ఆలయానికి హంగులు

- రెండో ప్రాకారానికి 27న శంకుస్థాపన
- హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- వెంకటపాలెంలో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

తుళ్లూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలోని వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయం మరింత ఆకర్షణీయంగా హంగులు అద్దుకోనున్నది. తిరుమల తిరుపతి దేవ స్థానం రూ.90 కోట్లు కేటాయించగా 27న సీఎం చంద్రబాబు రెండో ప్రాకారానికి శంకుస్థాపన చేయ నున్నారు. ఇందుకు సంబంధించి వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లను ఎస్పీ వకుల్‌జిందాల్‌తో కలిసి




టీటీడీ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఎస్పీ వకుల్‌జిందాల్

బుధవారం కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పరిశీలించారు. టీటీడీ జేఈవో వీరభద్రయ్య శంకుస్థాపన కార్యక్రమ వివరాలను కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27న ఉదయం 10 నుంచి 10.50 గంటల మధ్య భూమిపూజ ముహూర్తం నిర్ణయించినట్లు తెలిపారు. శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకుంటారన్నారు. అనంతరం ఆలయ సమీపంలో బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. సీఎం కార్యక్రమం పక్కాగా, సజావుగా జరిగేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. బహిరంగ సభ వేదిక, బందోబస్తు ఏర్పాట్లలో లోపాల కు తావులేకుండా చూడాలన్నారు. పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డీపీవో బి.వి. నాగసాయి కుమార్, జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలిపద్మ, డీఎస్పీ మురళీకృష్ణ, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, టి.టి.డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.శివప్రసాద్, చీఫ్ ఇంజనీర్ టి.వి.సత్యనారాయణ, కార్యనిర్వహక ఇంజనీర్ సురేంద్రనాథ్‌రెడ్డి, డిప్యూటీ కార్యనిర్వహక ఇంజనీర్లు నాగభూషణం, సత్యవతి, తహ సీల్దార్ హరిబాబు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించొద్దు

సీసీఐ కేంద్ర ప్రారంభోత్సవంలో మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత

గుంటూరు సిటీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పత్తి రైతులు దళారులను ఆశ్రయించవద్దని రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత తెలిపారు. గుంటూరు నల్లపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి బుధవారం విజయసునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా



పత్తిని పరిశీలిస్తున్న విజయసునీత, ఎమ్మెల్యే మాధవి, జేడీ

డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు సీసీఐ కేంద్రాలకు 14 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు చేస్తామన్నారు. నాణ్యమైన పత్తిని సీసీఐ కేంద్రాలకు తీసుకు వస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గల్లా మాధవి, మార్కెటింగ్ ఆర్‌జేడీ శ్రీనివాసరావు, ఉప సంచాలకులు దివాకరరావు, మార్కెటింగ్ జిల్లా అధికారి సత్యనారాయణ చౌదరి, యార్డు కార్యదర్శి చంద్రిక,బయ్యర్లు రవీంద్ర,ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

11 ఏఎంసీలు, 66 జిన్నింగ్ మిల్లులు

గుంటూరు: ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 11 ఏఎంసీల పరిధిలో 66 జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత తెలిపారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని పలు పత్తి కొనుగోలు కేంద్రాలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అక్కడ రైతులు తీసుకొచ్చిన పత్తిలో తేమ శాతాన్ని ఏ విధంగా లెక్కిస్తున్నారనేది పరిశీలించారు.

శబరిమలలో గుండెపోటుతో ఇప్పటం వాసి మృతి
- మంత్రి లోకేశ్ సహకారంతో గ్రామానికి మృతదేహం

న్యూ కేటగిరి విజేత ప్రకాశం జిల్లా ఎడ్ల జత
ఔషధాల తయారీలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం
26న జడ్పీ స్థాయి సంఘ సమావేశం
నకిలీ పురుగు మందులు సీజ్ 6

మరమ్మతుల్లో.. మాయ



కలెక్టర్ బంగ్లా రోడ్డులోని పరివర్తన భవన్

- సాంఘిక సంక్షేమ శాఖలో భారీ అక్రమాలు
- రూ 4.18 కోట్ల పనుల్లో అందిన కాడికి దోపిడీ
- రూ.50 లక్షల పనులను చూసి ఆశ్చర్యపోయిన కలెక్టర్

గుంటూరు(విద్య), నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల మరమ్మతుల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల విరుద్ధంగా కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి నిధులు స్వాహా నిధులు చేసినట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. కలెక్టర్ బంగ్లా రోడ్డులోని ఓ వసతి గృహం మరమ్మతులకే రూ.50 లక్షలు ఖర్చు చేసినట్లు రికార్డులు చూపడంతో ఇటీవల ఆ పనులను చూసి కలెక్టర్ తమీమ్ అన్సారియా సైతం విస్మయానికి గురయ్యారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దాదాపు సంవత్సరం క్రితం గుట్టు చప్పుడు కాకుండా చేసిన పనుల గుట్టు తాజాగా బహిర్గతం కావడంతో జిల్లాలో సంచలనం సృష్టిస్తోంది. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన వసతి గృహాల భవనాలు, మరుగుదొడ్లు, డోర్లు, తలుపులు, తాగునీటి సరఫరా, పెయింటింగ్, ఎలక్ట్రికల్ మరమ్మతులకు గత ఏడాది రూ.4.18 కోట్లతో ప్రతిపాదించారు. ఆయా పనులను ఏపీఈ ఐడబ్ల్యూఎస్ చేపట్టింది. వాస్తవంగా రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల లోపు పనులకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగించాలి. అయితే ఇందుకు భిన్నంగా గంపగుత్తగా పనులు అప్పగించినట్లు ఆరోప ణలు వస్తున్నాయి.

పథకం ప్రకారం నిధుల స్వాహా

గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో వసతి గృహానికి రూ.30 లక్షలు, రాజాగారితోటలోని భవనానికి రూ.25 లక్షలు, ఫిరంగిపురంలోని భవనానికి రూ.40 లక్షలు, కలెక్టర్ బంగ్లా రోడ్డులోని పరివర్తన భవన్‌కి రూ.50 లక్షలతో మరమ్మతులు చేశారు. ఈ క్రమంలో పథకం ప్రకారం గతంలో ఇక్కడ పనిచేసిన ఓ అధికారి, ఏపీఈఐడబ్ల్యూఎస్‌లోని కొంతమంది ఇంజనీర్లు కుమ్మక్కై నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మూడో కంటికి తెలియకుండా కాంట్రాక్టర్లను ఎంపిక చేసి తూతూమంత్రంగా పనులు చేసి రూ.లక్షల్లో నిధులు డ్రా చేసుకున్నట్లు సమాచారం. అప్పట్లో జిల్లాలో పనిచేసిన ఓ అత్యున్నత అధికారికే రూ.25 లక్షలకు పైగా ముట్ట చెప్పినట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఈ విషయం గురించి గతంలో పనిచేసిన డీడీ మధుసూదనరావు, ఏపీ ఈడబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను వివరణ అడగ్గా వారు స్పందించలేదు.

విచారణకు ఆదేశాలు..

నిబంధనల విరుద్ధంగా జరిగిన పనులపై ఇప్పటికే కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆర్‌అండ్‌బీకి చెందిన ఇంజనీరింగ్ నిపుణులతో విచారణ చేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. వసతి గృహాల్లో పనులు ఎక్కడ జరిగాయో తెలియక హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఎర్రజెండాను ఎగరవేస్తున్న పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు

రక్తికట్టిన రాచగావు
- ప్రారంభమైన వీరారాధన ఉత్సవాలు
8

అమరావతి అభివృద్ధికి.. రూ.1785 కోట్లు




- రెండో విడత పనులకు ఏడీసీఎల్ శ్రీకారం
- ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నిధులతో పనులు
- వరద నివారణకు ఉండవల్లిలో రెండో పంపింగ్ హౌస్
- గుంటూరు చానల్- కొండవీటివాగుపై రెండులేన్ల వంతెన
- జోన్- 8లో మౌలిక సదుపాయల కల్పనకు టెండర్ నోటిఫికేషన్

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగవంతమవుతున్నాయి. తొలి విడత చేపట్టిన పనులు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తుండడంతో రెండో విడత పనులను ప్రారంభించేందుకు 'అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) శ్రీకారం చుట్టింది. రాజధాని వరద ముంపు నివారణ పనులతోపాటు, జోన్- 8 పరిధిలోని పలు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.1785 కోట్లతో టెండర్లను ఆహ్వానించింది. ఈ నెల 17 నుంచి ఈ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌లో బిడ్లు డౌన్లోడ్ చేసుకుని, వచ్చే నెల 9వ తేదీ లోపు బిడ్లు అందజేయాలని తెలిపింది. అదే రోజు సాయంత్రం బిడ్లను తెరచి టెండర్లు ఖరారు చేయనున్నట్లు ఏడీసీఎల్ తెలి పింది.

వరద నివారణకు ప్రణాళిక..

రాజధాని అమరావతికి వరద ముప్పు లేకుండా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ క్రమంలో కొండవీటివాగు వరద నివారణపై ఏడీసీఎల్ అత్యంత పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలోనే కొండవీటివాగు వరద నీటిని కృష్ణానదిలోకి పంపించడానికి ఉండవల్లి వద్ద పంపింగ్ హౌస్ నిర్మించింది. అదే సమయంలో రాజధాని గుండా వెళ్లే కొండవీటివాగు, పాలవాగులను విస్తరించింది. ఈ రెండు వాగుల వెడల్పును 70 మీటర్ల వరకు పెంచారు. కొండవీటివాగు వరద నీటిని నిల్వ కోసం శాఖమూరులో నిర్మించే సెంట్రల్ పార్కులో 50 ఎకరాల విస్తీర్ణంలో రిజర్వాయర్‌కు కేటాయించారు. దీంతోపాటు నీరుకొండ, కురగల్లు, పెనుమాక వద్ద రిజర్వాయర్లు ఏర్పాటు చేస్తున్నారు. అయినప్పటికీ వరద ముంపు అవకాశం లేకుండా ఉండేందుకు ఉండవల్లి వద్ద రెండో పంపింగ్ హౌస్‌ను నిర్మించాలని ప్రభుత్వం భావించింది. రూ.423.64 కోట్లతో 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో మరో పంపింగ్ హౌస్‌ను నిర్మించనున్నది. పంపింగ్ హౌస్ ఏర్పాటుకు సంబంధించి సర్వే, ఇన్వెస్టిగేషన్, డిజైన్, నిర్మాణం, పరిశీలన, పదహేనేళ్లపాటు నిర్వహణకు సంబంధించి మొత్తంగా కాంట్రాక్టు వాల్యూని రూ.423.64 కోట్లుగా ఏడీసీఎల్ నిర్ణయించింది. దీంతోపాటు కొండవీటి వాగు, గుంటూరు చానల్ కలిసేచోట షిప్‌లాక్, రెగ్యులేటర్లతో కలిపి రెండు లేన్ల వంతెనను నిర్మించనున్నారు. దీనికోసం రూ.55.85 కోట్లు కేటాయించారు. రెండేళ్లలో దీని నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.



కొండవీటి వాగు

నాలుగు గ్రామాల్లో అభివృద్ధి పనులు

రాజధాని అమరావతి పరిధి లోని జోన్-8లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం రూ.1305.39తో ఏడీసీఎల్ టెండర్లను ఆహ్వానించింది. కృష్ణాయపాలెం, వెంకటపాలెం, పెనుమాక, ఉండవల్లి గ్రామాల్లో రహదారుల నిర్మాణంతో పాటు డ్రెయినేజీలు, నీటి సరఫరా, సీవరేజీ, విద్యుత్, కమ్యూనికేషన్ లైన్ల కోసం కావాల్సిన యుటిలిటీ డక్టులు, పునర్వినియోగ నీటిలైను, ఎస్‌టీపీ, ఎవెన్యూ ప్లాంటేషన్‌తోపాటు లే అవుట్లను అనుసంధానించే మౌలిక సదుపాయాల కల్పన చేపట్టాలి. ఇందు కోసం రెండేళ్ల కాల వ్యవధిని లక్ష్యంగా పెట్టుకున్నారు.

కమాండ్ కంట్రోల్‌తో.. రాజధాని భద్రత

- ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు సూచనలు
- వెలగపూడి సచివాలయం వద్ద కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి భద్రతకు కమాండ్ కంట్రోల్ రూం కీలకమైందని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. వెలగపూడి సచివాలయం వద్ద గరుడ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. డ్రోన్ కెమేరాలను కంట్రోల్ రూంకు అనుసంధానం చేసి రాజధాని ప్రాంతంలో భద్రతను పరిశీలించారు. కెమెరాల పనితీరు, నిర్వహణ, ఫుటేజ్ భద్రత వంటి అంశాల గురించి ఆరా తీశారు. కెమేరాల నిర్వహణ, సమాచార విభాగ పనితీరుని సమర్థంగా నిర్వహించాలని అధికారులకు ఎస్పీ సూచనలు చేశారు. సచివాలయానికి ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగుల రాకపోకల మార్గాల్లోని సీసీ కెమేరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అవాంతరాలు ఎదురైతే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్, ట్రాఫిక్ అధికారులను అప్రమత్తం చేస్తుండాలని తెలిపారు. కమ్యూనికేషన్ విభాగ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సచివాలయం, పరిసర భద్రతా పర్యవేక్షణ కోసం ఉపయోగిస్తున్న డ్రోన్ కెమేరాల పని తీరును ఎస్పీ పరిశీలించారు. సచివాలయం పరిసర ప్రాంతాలు, వీవీఐపీ/వీఐపీల రాకపోకలు జరిగే సీడ్ యాక్సెస్ రోడ్డు, కరకట్ట రోడ్డు, సచివాలయం - ప్రకాశం బ్యారేజ్ మార్గాల్లోని పరిస్థితులను పర్యవేక్షించేందుకు కమాండ్ కంట్రోల్ రూం ఉపయోగపడు తుందన్నారు. వీవీఐపీ/వీఐపీ బందోబస్తు నిర్వహణకు అవసరమైన సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బందికి వేగంగా చేరవేస్తుందన్నారు. రాజధానిలో ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా ముందస్తు సూచనలు ఇస్తుందన్నారు. సచివాలయ పరిసరా ల్లో భద్రత, బందోబస్తు నిర్వహణలో ఉన్నతాధికారుల ఆదేశాలను క్షేత్రస్థాయి పోలీస్ సిబ్బందికి చేరవేసే వారధిగా ఈ కేంద్రం వ్యవ హరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రవికుమార్, డీఎస్పీలు మురళీ కృష్ణ, శ్రీనివాసులు, సీఐలు ఆశహరి శ్రీనివాస్, కొంకా శ్రీనివాస్, మాతంగి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



డ్రోన్ కెమేరాను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

24న క్రోసూరులో జాబ్ మేళా

క్రోసూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 24న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఇ.తమ్మాజీరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, అభ్యర్థుల అర్హతను బట్టి రూ.15 వేల నుంచి రూ. 35 వేల వరకు వేతనం ఉంటుందన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయసులోపు వారు అర్హులని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, విద్యార్హతల నకళ్లతో హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 7779858789, 8074393466 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నకిలీ పురుగు మందులు సీజ్

గురజాలటౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్టిముక్కలలో 10 బాక్సుల నకిలీ పురుగు మందులను పట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాలుగు రోజుల క్రితం గురజాల పోలీసులు దాడులు నిర్వహించి ఓ గృహంలో నిల్వ ఉంచిన పురుగుల మందులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 6 లక్షలు ఉంటుందని పోలీసుల అంచనా. ప్రముఖ పురుగు మందుల కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దీనిపై పోలీసులను వివరణ కోరగా.. గ్రామానికి చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని చెప్పారు. వీరికి సరఫరా చేస్తున్న తెలంగాణకు చెందిన వ్యక్తి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

వాహన మరమ్మతులపై ఉచిత శిక్షణ

గుంటూరు విద్య నవంబరు 19 ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు వాహన మరమ్మతులపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా పారిశ్రామిక శిక్షణా కేంద్రం (ఐటీఐ) కో-ఆర్డినేటర్ సాయి వరప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ అనంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న యువత ఆధార్, పదవ తరగతి మార్కుల జాబితా ఇతర వివరాలతో కలెక్టరేట్ ఎదురుగా ఉన్న జిల్లా పారిశ్రామిక శిక్షణ కేంద్రం (ఐటీఐ కళాశాల)లో సంప్రదించాలని సూచించారు. ఇతర వివరాలకు 73868 85639 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

CHEBROLU HANUMAIAH INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Chandramoulipuram, Chowdavaram, Guntur – 522019, Andhra Pradesh.
Accredited by NAAC & AUTONOMOUS
Ph:7382008494, www.chips.ac.in

B. PHARMACY AND PHARM.D CATEGORY -"B" ADMISSIONS- 2025

Applications are invited from eligible candidates for admission under category "B" seats (Management Quota) in the prescribed proforma for the academic year 2025-2026. Application forms can be downloaded from the college website www.chips.ac.in or can be had from the college office between 10:30 a.m to 4:30 p.m from **20-11-2025 to 23-11-2025.** Filled–in applications both Online/ Manual in the prescribed form along with copies of relevant certificates and application fee of Rs. 1,000/- (Non- Refundable) paid in cash or by D.D should be submitted to the College Office either in Person or by Registered Post between **20-11-2025 to 23-11-2025** will only be considered. Merit list will be displayed in the College website on **25-11-2025** as per the Govt. rules.

PRINCIPAL



ఉద్యోగావకాశాలు

➾ ACODE DESIGNER SANITARY ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాలలో పనిచేయుటకు అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. ఇంటర్వ్యూ తేది : 23/11/2025.VR ENTERPRISES, ఏటుకూరు రోడ్, గుంటూరు. 94416 46555
AJG-0267472

➾ TATA కంపెనీ లో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్స్ కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. సంప్ర॥ 94908 66938.
AJG-239731

➾ గుంటూరు పరిసర ప్రాంతాల్లో ప్రముఖ పురుగు మందుల కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: డిగ్రీ, జీతం : 15000+3000. సంప్ర॥ 9121469383.
AJG-249468

➾ తెనాలి సన్‌రైజ్ కార్ కేర్‌నందు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ కలిగిన మేనేజర్, కార్ వాషింగ్ చేయుటకు సర్వీసింగ్ బాయ్స్, అనుభవం గల మెకానిక్ వర్కర్ తెనాలి పరిసరాల ప్రాంతాల వారు కావలెను. సెల్ : 9985982838
AJG-249470

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➾ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259778

FLAT FOR SALE

➾ గుంటూరు, గుజ్జనగుండ్ల పెద్ద పలకలూరు రోడ్డు కౌంటు ఆఫీసు, Opp. రోడ్డులో సాయి కృష్ణనగర్, 3వలైన్‌లో శ్రీ సాయి కృష్ణ అర్కేడ్‌లో 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ మొత్తం 5. 2313Sft తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9849470552.
RK-632

EDUCATION

➾ Spot Adm:Bring Originals Before 2 PM 20/11, BA History/Spl English, BCom Comp App only Rs 5000 per semester, PLNM Degree College, opposite ANU.Con: 9177408565
AJG-267418

CHANGE OF SURNAME

➾ I,MEDUKONDU HOLY GRACE(OLD NAME)D/O MEDIKONDU SAMUEL AND MY MOTHER NAME WAS MEDIKONDU LALITHA PRASANNA(LATE)R/O DOOR NO.1-79,PONNEKALLU,TADIKONDA MANDAL,GUNTUR DIST-522018,AP,INDIA.I HAVE CHANGED MY SURNAME AS MEDIKONDU HOLY GRACE(NEW NAME)D/O MEDIKONDU SAMUEL HEARAFTER MY SURNAME KNOWN AS MEDIKONDU HOLY GRACE(NEW NAME)D/O MEDIKONDU SAMUEL AND MY MOTHER NAME WAS MEDIKONDU LALITHA PRASANNA(LATE).
AA-318

పోయినవి

➾ చంద్ర నాగేంద్రం W/o సీతారామయ్య, డినెం. 15-1, బూతుమల్లి గ్రామం, వేమూరు మండలం, బాపట్ల జిల్లా. ఎ.పి. నాకు చెందిన స్థలం డాక్యుమెంట్ నెంబర్ 2171/2021. (SRO, Tenali west) బూతుమల్లి నుండి వేమూరులో జిరాక్స్ తీసుకొని వెళుతుండగా దారిలో నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ ది. 12-11-2025 న పోయినది. కావున ఎవరికైనా దొరికినచో 80749 54750 కు తెలుపగలరు.
AJG-249471

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!



ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్నా కూడా ఈ నెంబర్లకు ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్ - 97036 18725
గుంటూరు 2 టౌన్ - 99854 01056
తెనాలి - 99854 11202
నరసరావుపేట - 99854 11206
బాపట్ల - 99663 35084
పిడుగురాళ్ల - 93909 05725
మంగళగిరి - 93986 73618
అమరావతి - 95027 86195
పొన్నూరు - 97042 99094
రేపల్లె - 99854 12254
చిలకలూరిపేట - 91103 23914
వినుకొండ - 99662 50266
మాచర్ల - 88861 19952
సత్తెనపల్లి - 97048 67908
ప్రత్తిపాడు - 63004 34285
సర్క్యులేషన్ మేనేజర్: 99854 11214

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

న్యూ కేటగిరి విజేత ప్రకాశం జిల్లా ఎడ్ల జత



విజేతకు బహుమతి ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

కారంపూడి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పల్నాటి వీరారాధన ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక నూతన బస్టాండ్ సెంటర్ వద్ద నిర్వహిస్తున్న బుధవారం న్యూ కేటగిరి విభాగంలో ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహించారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని, ప్రారంభించారు. ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం మద్దిరాల ముప్పాళ్లకు చెందిన పుచ్చకాయల శేషాద్రి చౌదరి ఎడ్ల జత బండను నిర్ణీత సమయంలో 5,051 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలేనికి చెందిన అత్తోట శిరీషా చౌదరి, శివకృష్ణ చౌదరి ఎడ్లజత 5 వేల అడుగులతో రెండో స్థానం, గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండబాలవారిపాలేనికి చెందిన జీపీ చౌదరి, లక్ష్మి దీక్షిత్ చౌదరి ఎడ్ల జత 4,679 అడుగులతో మూడోస్థానం, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం పిన్నెల్లికి చెందిన పిక్కిలి తేజస్వి మురళి కునాల రామకోటయ్య ఎడ్ల జత 4,304 అడుగులతో నాలుగోస్థానం, పల్నాడు జిల్లా మేడికొండూరు మండలం పాలడుగుకు చెందిన వెదురుపల్లి శ్రీనివాసరావు, శాకమూరి విజయ పవన్ కుమార్ ఎడ్ల జత 4,288 అడుగులతో ఐదోస్థానం, పల్నాడు జిల్లా పెదనందిపాడు మండలం రాజుపాలేనికి చెందిన డప్పెలపూడి వినోద్ కుమార్, మాచవరానికి చెందిన కేవీఆర్ బుల్స్ సంయుక్త ఎడ్ల జత 4250 అడుగులతో ఆరోస్థానంలో నిలిచాయి. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, సర్పంచ్ సరస్వతి బాలు నాయక్, సొసైటీ చైర్మన్ నాగవరపు రామకృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరి, రైతు సంఘం నేతలు బహుమతులు ప్రదానం చేశారు.

శబరిమలలో గుండెపోటుతో ఇప్పటం వాసి మృతి

● మంత్రి లోకేశ్ సహకారంతో గ్రామానికి చేరిన మృతదేహం



భార్య, పిల్లలతో వెంకటకృష్ణ (ఫైల్‌ఫోటో)

తాడేపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తోటి వారితో కలిసి శబరిమలై అయ్యప్ప దర్శనానికి వెళ్లిన తాడేపల్లి మండలం ఇప్పటం వాసి గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన వీరంకి వెంకటకృష్ణ తోటివారితో కలిసి అయ్యప్ప స్వామి దర్శనానికి (మాల వేసుకోలేదు) ఈ నెల 16న శబరిమలై యాత్రకు వెళ్లాడు. 17న పంబ నదిలో స్నానం చేస్తుండగా గుండెపోటుకు గురై మృతి చెందాడని తోటివారు తెలిపారు. టీడీపీ ఇప్పటం గ్రామ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న మంత్రి నారా లోకేశ్ చొరవ చూపించి వెంకటకృష్ణ (35) మృతదేహాన్ని బుధవారం అంబులెన్స్ ద్వారా శబరిమలై నుంచి స్వగ్రామానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు. మృతునికి వ్యవసాయం జీవనాధారం కాగా, మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రామ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు, పలువురు నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు మృతదేహానికి నివాళులర్పించి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రశ్నపత్రంలో పొరపాట్లు పునరావృతం కాకూడదు

ఏఎన్‌యూ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఏఎన్యూ పరిధిలో జరిగే పీజీ ప్రశ్నపత్రాల రూపకల్పనలో మరోమారు పొరపాట్లు దొర్లకూడదని రెక్టార్ ఆచార్య శివరాం ప్రసాద్ సంబంధిత ఉద్యోగులకు సూచించారు. వర్సిటీ పరిధిలో ఈ నెల 18న పీజీ పరీక్షలకు సంబంధించి సైన్స్ ప్రశ్న పత్రం చేతిరాతతో విద్యార్థులకు ఇవ్వడంపై విద్యార్థుల నుంచి నిరసన వ్యక్తమైంది. దీనిపై బుధవారం రెక్టార్ పీజీ పరీక్షల సమ న్వయకర్త విభాగం ఉద్యోగులను తన కార్యాలయానికి పిలిపించుకొని ఆరాతీశారు. చేతి రాతతో కూడిన ప్రశ్న పత్రాలను ఇవ్వడంపై ఆయన ఉద్యోగుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు.

దుకాణంలో పేలుడు..



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

చెరుకుపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆరుంబాకలో గల ఓ దుకాణంలో బుధవారం జరిగిన పేలుడుతో సమీప ప్రాంతాల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పేలుడు ధాటికి దుకాణం రేకులు సుమారు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డాయి. పోలీసుల కథనం ప్రకారం.. నేల టపాసులు తయారు చేయడానికి ఉపయోగించే మందును దుకాణంలో యజమాని పెట్టారు. ఉదయం అతని భార్య దుకాణం తీసి దేవుడి దగ్గర సాంబ్రాణి కడ్డీలు వెలిగించి బయటకు వచ్చింది. ప్రమాదవశాత్తు కడ్డీలు టపాసుల మందులో పడటంతో పేలుడు సంభవించింది. విజయవాడలో మావోయిస్టుల కదలికల నేపథ్యంలో పోలీసులు క్లూస్‌టీంతో చేరుకుని.. ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గంగాధరరావుకు ఉత్తమ రైతు అవార్డు

గుంటూరు సిటీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వట్టిచెరుకూరు మండలం సౌపాడు గ్రామానికి చెందిన ఇక్కుర్తి గంగాధరరావు ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు. డిగ్రీ వరకు చదివిన ఆయన గత కొన్ని దశాబ్దాలుగా వరి పంటలో వినూత్న ప్రయోగాలు చేశారు. వ్యవసాయ రంగంలో ఆయన సేవలను గుర్తించిన భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్) ఉత్తమ రైతు పురస్కారానికి ఎంపిక చేసింది. తెలంగాణలోని రాజేంద్రనగర్ భారతీయ వరి పరిశోధనా సంస్థలో రైతు దినోత్సవం సందర్భంగా అవార్డును ప్రదానం చేసింది.



గంగాధరరావుకు అవార్డు అందజేస్తున్న శాస్త్రవేత్తలు

ఔషధాల తయారీలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం



ఫార్మసీ వారోత్సవాల ర్యాలీలో పాల్గొన్న వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్

ఏఎన్‌యూ నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఔషధాల తయారీలో ఫార్మసిస్టుల కీలక పాత్ర పోషిస్తున్నారని అచార్య నాగార్జున యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గంగాధరరావు పేర్కొన్నారు. వర్సిటీ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో బుధవారం ఫార్మా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ముఖ్య అతిథిగా వీసీ ప్రారంభించారు. ప్రొఫెసర్ శివరాంప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం పాల్గొన్నారు. డాక్టర్ కేవీ ప్రవల్లిక మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అధ్యాపకులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఫార్మసీ కళాశాల ఆచార్యులు తేజోమూర్తి, ఎన్‌పీడబ్ల్యూ కో-ఆర్డినేటర్ డాక్టర్ షేక్. మస్తానమ్మ వారం రోజులు నుంచి నిర్వహిస్తున్న వివిధ రకాల పోటీలను క్లుప్తంగా వివరించారు. ప్రొఫెసర్ దేవినేని జ్యోతిర్మయి, ర్యాంకింగ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రవి పరిమి, డాక్టర్ కె.విజయ్ కిషోర్, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షల తనిఖీ

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగుతున్న పీజీ, వృత్తి విద్యా కోర్సుల పరీక్షలను రెండవ రోజు సమన్వయకర్త ఆచార్య ఎం.సుబ్బారావు తనిఖీ చేశారు. వర్సిటీ బోటనీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. సమర్థంగా పరీక్షల నిర్వహణకు పరిశీలకులతో పాటు.. మూడు తనిఖీ బృందాలను నియమించామని చెప్పారు.

న్యాయవిద్యార్థులకు అభినందన..

విశాఖలో జరిగిన సీఐఐ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ విద్యార్థులను తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కె.గంగాధర్‌రావు తన కార్యాలయంలో అభినందించారు. విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.విజయలక్ష్మి తోడ్పాటుతో సదస్సులో న్యాయపరమైన కంపెనీల పెట్టుబడుల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూడగలిగామని విద్యార్థులు వీసీకి వివరించారు.

పెదకాకాని మల్లేశ్వరస్వామి సేవలో మంత్రి సుభాష్



రాహు కేతు పూజలో మంత్రి సుభాష్

పెద కాకాని, నవం బరు 19 (ఆంధ్ర జ్యోతి): పెద కాకానిలోని గంగ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వా మి దేవస్థానాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం దర్శించారు. మంత్రికి అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మల్లేశ్వర స్వామి, భ్రమరాంబ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపిం చారు. రాహు కేతులకు పూజలు చేయించారు. అర్చకస్వా ములు వేద ఆశీర్వచనం అందజేసి, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. స్వామి ప్రసాదం, చిత్ర పటం బహూకరించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	128, 137, 148
చికెన్ విత్ స్కిన్(కిలో)	240.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	250.00

నిత్యాన్నదాన పథకానికి విరాళం

పెదకాకాని, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): పెద కాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలో నిత్య అన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన తిరుక్కోవల్లూరి సాంబమూర్తి పేరు మీద భార్య శోభ రూ. 50,116, గుంటూరుకు చెందిన నందిగామ సాంబశివరావు, నర్రా రామమూర్తి, గింజుపల్లి గోపాల్ స్వామి పేరు మీద నందిగామ శిరీష, ప్రసాద్ రెడ్డి దంపతులు రూ.50 వేలు విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ జి. లీలాకుమార్ బుధవారం తెలిపారు.

50,247 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 52,346 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 50,247 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 14,006 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10000	18000
నెంబరు. 5	10000	16000
273	10500	14500
341	10000	17500
4884	----	----
సూపర్ 10	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	16000
షార్క్-1	-----	----
బ్యాడిగి	11000	18200
దేవనూరు డీలక్స్	10500	17500

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	10000	14300
ఏసీ కామన్ వెరైటీ		
334	10500	17500
నెంబరు. 5	12000	16500
341	12000	18000
4884	11000	14600
సూపర్ 10	10500	16000
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	11000	16000
బ్యాడిగి	10000	18500
దేవనూరు డీలక్స్	10500	17700
తాలుకాయలు	5000	9000

26న జడ్పీ స్థాయి సంఘ సమావేశం

గుంటూరు సిటీ, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ ఆరవ స్థాయి సంఘం సమావేశం ఈ నెల 26న నిర్వహించనున్నట్లు సీఈవో వీర్ల జ్యోతిబసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైస్ చైర్‌పర్సన్ బత్తుల అనురాధ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. సంక్షేమం, కార్పొరేషన్లు, డీఆర్డీఏ, డ్వామా, గృహ నిర్మాణం తదితర శాఖలపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

యడ్లపాడు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగారావుపాలెం గ్రామ పరిధిలోని పేకాట స్థావరంపై పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలోని చెరువు కట్టపై ముళ్ల పొదల చాటున పేకాడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు. రూ.10,240లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

శ్రీగంధం చెట్లు చోరీ

రొంపిచర్ల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుబ్బయ్యపాలెం గ్రామ సమీపంలో శ్రీగంధం చెట్లను దుండగులు రెండు రోజుల క్రితం నరికి దుంగలను తీసుకెళ్లారు. గ్రామానికి చెందిన ఇంటూరి చిన వెంకటరావు సుమారు మూడున్నర ఎకరాల్లో ఎర్రచందనం, శ్రీగంధం చెట్లను సాగు చేస్తున్నారు. 150 మొక్కలను పెంచుతుండగా 25 శ్రీ గంధం చెట్లను దొంగలించారు. వీటి విలువ సుమారు రూ.20 లక్షల మేర ఉంటుందని బాధితుడు తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

వాట్సాప్‌తో కొనుగోళ్లు

(5వ పేజీ తరువాయి)

ధాన్యం అమ్ముకునే విషయంలో ప్రతీ సీజన్‌లోనూ రైతుల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందుతూనే ఉంటాయి. ఈ క్రమంలో అర్హత కలిగిన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. వాట్సాప్ నెంబరుకు హాయ్ అనే మెసేజ్ పెట్టిన తర్వాత ఏఐ వాయిస్ ఇచ్చే సూచనలను రైతులు పాటించాల్సి ఉంటుంది. ఆధార్ నంబరు ఎంటర్ చేసిన తర్వాత రైతు తన పేరును ధ్రువీకరించాల్సి ఉంటుంది. ఏ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్మాలనుకుంటున్నారో తెలియపరచడంతో, విక్రయానికి సంబంధించి ఇచ్చే మూడు తేదీలలో ఓ దానిని రైతు ఎంపిక చేసుకునే వీలు కూడా కల్పించారు. ఇక ఏ రకం ధాన్యం, పరిమాణం ఎంత అనే వివరాల కోసం ప్రత్యేక ఆప్షన్ వాట్సాప్ ద్వారానే ఇవ్వనున్నారు. తర్వాత ప్రక్రియగా అమ్మకం తేదీ ఖరారు, షెడ్యూల్ బుక్ అయినట్లు స్లాట్ కూపన్ వాట్సాప్ ద్వారానే రైతుల దరికి చేరేలా టెక్నాలజీని ప్రభుత్వం డిజైన్ చేసింది. ఈ విధానంలో అన్నదాతలకు సమయం ఆదాతో పాటు ఖర్చులూ తగ్గనున్నాయి.

బాపట్ల జిల్లాలో 2 లక్షల టన్నులు

బాపట్ల జిల్లాలో మంగళవారం 5 కొనుగోలు కేంద్రాల సేవలను అందుబాటులోకి తెచ్చిన సివిల్ సప్లయిస్ విభాగం బుధవారం 117 కేంద్రాలను ప్రారంభించింది. రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చింది. గతేడాది 93,000 మెట్రిక్ టన్నుల సేకరించగా, ఈ ఏడాది ఏకంగా రెండు లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేసింది.

గుంటూరు నగర పాలక సంస్థ
బహిరంగవేలం నోటీసు

ROC.NO.114/2025/ADH Dt: 19.11.2025.

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో గల వివిధ ఏరియాలో ఉన్న Alstomia Scholaris (SaptaParni) చెట్లను అత్యవసర రీత్యా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండుటకుగాను మొత్తము 114 చెట్లను తొలగించి తీసుకువెళ్ళేందుకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని పత్రిక ప్రకటన ద్వారా ది: 20-11-2025 న తెలియజేయుట జరుగును. తదుపరి పత్రిక ప్రకటన వచ్చిన 3 దినములలోపు అనగా ది: 24-11-2025 ఉదయం 11:00 గంటలకుగుంటూరు నగరపాలక సంస్థ నందు గల సైకిల్ స్టాండ్ దగ్గర ఈ క్రింది తెలిపిన విధముగా బహిరంగ వేలం నిర్వహించబడును.

Sl. No	Item Name	No. of Trees	Deposit (Cash)	Starting Base Bid Amount
1	AlstomiaScholaris (SaptaParni)	114	Rs.2000/-	Rs.10000/-

నిబంధనలు:-
1. బహిరంగ వేలములో హెచ్చు పాటను ఏది ఎక్కువైతే ఆమొత్తము ఆమోదించబడును.
2. హెచ్చు పాట దారులు 3 దినములలోపు పాట మొత్తము మరియు సదరు మొత్తము పై అమలులో ఉన్న జి.యస్.టి. 18% ట్యాక్సు ను అదనముగా చెల్లించవలెను.
3. నిర్ణీత ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ / నగదు రూపములో మాత్రమే పాట సమయములో స్వీకరించబడును.
4. హెచ్చు పాట దారులు పాట మొత్తము చెల్లించిన తర్వాతే వర్క్ ఆర్డర్ జారీ చేయుట జరుగును.
5. హెచ్చు పాట దారులు వర్క్ ఆర్డర్ పొందిన వెంటనే పని ప్రారంభించి 7 దినములలోపు పూర్తి చేయవలెను.
6. సదరు వేలమును గాని అంగీకరించుటకు మరియు తిరస్కరించుటకు కమీషనరు గారికి అధికారము కలదు.
7. సదరు బహిరంగ వేలముపై పునరాలోచనకు గానీ, వాయిదా వేయుటకు గానీ నగరపాలకసంస్థ కమీషనరు గారికి పూర్తి అధికారములు కలవు.

ఇతర వివరముల కొరకు నగరపాలక సంస్థ పార్కు విభాగము నందు కార్యాలయపు పనివేళల యందు నగరపాలక సంస్థ హార్టికల్చరిస్ట్ గారిని సంప్రదించవలెను.

సం/- **కమీషనరు,** గుంటూరు నగరపాలకసంస్థ

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు జోనల్ ఆఫీస్: మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034, బ్రాంచి ఆఫీస్ చిరునామా: **గుంటూరు-2** లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు). ఇందుమూలముగా ఈ క్రింది నోటీసు జారీ చేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండ తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. పసుపులేటి శ్రీనివాస రావు, తండ్రి: వెంకటేశ్వర్లు, డోర్ నెం. 22-4-25, పి.వి.ఆర్. కాంప్లెక్స్, పాత గుంటూరు, లాలాపేట, గుంటూరు-522003. మరియు వ్యాపారం: ఈ.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్, సంక్రాంతి బ్లాక్, బాలాజీ నగర్, 4వ లైన్, విజయ్ డిజిటల్స్ ఎదురుగా, ఇన్నర్ రింగ్ రోడ్డు, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా. **2. పసుపులేటి మహాలక్ష్మి,** భర్త: శ్రీనివాస రావు, ఈ.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్, సంక్రాంతి బ్లాక్, బాలాజీ నగర్, 4వ లైన్, విజయ్ డిజిటల్స్ ఎదురుగా, ఇన్నర్ రింగ్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా. **3. సుద్దపల్లి సుబ్రహ్మణ్యం,** తండ్రి: వెంకటప్పయ్య, డోర్ నెం. 3-490/1, ఉండవల్లి సెంటర్, తాడేపల్లి పోస్ట్, గుంటూరు జిల్లా-522501.	08.12.2021 రూ. 18,00,000/- (అక్షరాలా పద్దెనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	27-10-2025 ది. 27-10-2025 తేది నాటికి రూ. 46,81,208/- (అక్షరాలా నలభై ఆరు లక్షల ఎనభై ఒక్క వేల రెండు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే)
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **GNTR4TF1903270020**		

అస్తిదారులు అయిన పసుపులేటి శ్రీనివాస రావు మరియు మహాలక్ష్మి గార్లు తనఖా పెట్టిన స్థిరాస్తి వివరాలు (ఎం.ఓ.డి డాక్యుమెంట్ నెం. 1535/2019):
ఐటమ్ నెం. 1: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, కొప్పురవూరు గ్రామ పంచాయతీ ఏరియా, కొప్పురవూరు గ్రామం, డి. నెం. 22/సి నందు గల 220 చదరపు గజాలు లేదా 183.95 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం. 33 ఖాళీ నివాస స్థలం శ్రీ పసుపులేటి శ్రీనివాస రావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 16 లోని స్థలం - 36 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 34 లోని స్థలం - 55 అడుగులు, **పడమర:** 25 అడుగుల వెడల్పు గల రోడ్డు - 36 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 32 లోని స్థలం - 55 అడుగులు, పై హద్దులలో ప్లాట్ నెం. 33 లోని 220 చదరపు గజాలు లేదా 183.95 చదరపు మీటర్ల ఖాళీ నివాస స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. పెదకాకాని యొక్క డాక్యుమెంట్ నెం. 7561/2006 కు సంబంధించినది).
ఐటమ్ నెం. 2: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, కొప్పురవూరు గ్రామ పంచాయతీ ఏరియా, కొప్పురవూరు గ్రామం, డి. నెం. 22/సి నందు గల 220 చదరపు గజాలు లేదా 167.22 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం. 17 ఖాళీ నివాస స్థలం శ్రీమతి పసుపులేటి మహాలక్ష్మి గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** 25 అడుగుల వెడల్పు గల రోడ్డు - 36 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 16 లోని స్థలం - 50 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 32 లోని స్థలం - 36 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 18 లోని స్థలం - 50 అడుగులు. పై హద్దులలో ప్లాట్ నెం. 17 లోని 220 చదరపు గజాలు లేదా 167.22 చదరపు మీటర్ల ఖాళీ నివాస స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. పెదకాకాని యొక్క డాక్యుమెంట్ నెం. 3994/2004 కు సంబంధించినది).

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

ప్రదేశం: గుంటూరు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11213, 99854 11225, 99854 01877, 99854 04047, 99854 01614

ప్రతి వీధిలో శునకాలు

- భారీగా పెరిగిన కుక్కల సంతతి
- అమలు కాని సుప్రీంకోర్టు ఆదేశాలు


నగరంలో వీధిలో కుక్కలు

గుంటూరు కార్పొరేషన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. నగరంలో సుమారు 20 వేలకు పైగా కుక్కలు ఉన్నట్లు అంచనా. ఇవన్నీ కూడా వీధుల్లో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కొన్నేళ్ల కిందట కుక్కల నియంత్రణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లను చేపట్టారు. కుక్కలకు ఆపరేషన్ చేయకుండానే గాట్లు పెట్టి స్వచ్ఛంద సంస్థ డబ్బులు సొమ్ము చేసుకుంది. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా గుంటూరు నగరంలో కుక్కల సంఖ్య మరింతగా పెరిగిపోయింది. ఇటీవల సుప్రీంకోర్టు కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా వాటన్నింటికీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాలని సూచించింది. అయితే ఆ దిశగా చర్యలు చేపట్టేందుకు గుంటూరు నగరపాలక సంస్థ ఇప్పుడు పనులు ప్రారంభించింది. పొన్నూరు రోడ్‌లో కుక్కల నియంత్రణకు ప్రత్యేక హాస్పిటల్ నిర్మాణం చేపడుతోంది. దీని నిర్మాణం ఏప్పటికి పూర్తవుతుందో.. నియంత్రణ ఆపరేషన్లు ఎప్పుడు జరుగుతాయోనని నగర ప్రజలు పెదవి విరుస్తున్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నసీర్

అన్ని ప్రాంతాల్లో అభివృద్ధికి పునాదులు

- తూర్పు ఎమ్మెల్యే నసీర్
- రూ.27.50 లక్షలతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రధాన కూడళ్ల నుంచి మారుమూల ప్రాంతాల వరకు అభివృద్ధికి పునాదులు వేస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. నగరంలోని శారదాకాలనీ, శ్రీనగర్‌లో రూ.27.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి కనీసం రోడ్లకు కూడా నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేయకుండా 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి శకం ఆరంభమైందన్నారు. దీంతోపాటు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కంకణబద్ధులై ఉన్నామని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చని ఎమ్మెల్యే నసీర్ సూచించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు చిట్టబత్తిన చిట్టిబాబు, డిప్యూటీ మేయర్ షైక్ షాజీలా, కార్పొరేటర్ ముప్పవరపు భారతి, మహంకాళి నరసింహారావు, గోళ్ల ప్రభాకర్, వంగర ఏడుకొండలు పఠాన్ బాజీ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్ని క్రమబద్ధీకరించండి

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో అభివృద్ధి పనులకు అవసరమైన ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలని కమిషనర్ పులి శ్రీనివాసులును తూర్పు ఎమ్మెల్యే నసీర్ కోరారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని వేణుగోపాలస్వామి దేవాలయం పరిధిలో, ప్రగతి నగర్, ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలని విన్నవించారు. పీఎంజేవీకే పథకం ద్వారా మైనారిటీల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ భూములు దోహదం చేస్తాయన్నారు. ప్రధానంగా మహిళలకు వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 30 నిరుపేదలకు వరమన్నారు. ఎమ్మెల్యే నసీర్ వినతికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

గాంధీ పార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండాలి

- కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ముఖ్యమైన గాంధీ పార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పార్క్‌లో స్కేటింగ్ రింగ్, టాయ్ ట్రైన్‌ను వినియోగంలోకి తీసుకురావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ గాంధీ పార్క్‌ను, స్తంభాలగరువు, తారక రామనగర్, సుగాలీ కాలనీ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బంది తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గాంధీ పార్క్‌లో మొక్కల ట్రిమ్మింగ్, లాన్ కటింగ్ ఎప్పటికప్పుడు జరగాలని, మొక్కలకు నీరు సక్రమంగా అందించాలన్నారు. పార్క్‌లో మరమ్మతుకు గురైన స్కేటింగ్ రింగ్‌ను, టాయ్ ట్రైన్‌ను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులను అలరించేలా చేపల అక్వేరియం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు జరిగే సమయంలో ఎమినిటీ కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే ఉండాలన్నారు. ప్రతి పనిని థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సంస్థ ధ్రువీకరించిన అనంతరమే తాను నేరుగా పరిశీలించి, బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. పారిశుధ్య పనులు మైక్రో ప్యాకెట్స్ వారీగా పిన్ పాయింట్‌గా జరగాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట డీఈఈలు రమేశ్ బాబు, హనీఫ్, కార్పొరేటర్ పి.సమత, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మూర్ఛవ్యాధి నియంత్రణ సాధ్యమే

- న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ

గుంటూరు మెడికల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మెదడులోని నాడీకణాల మధ్య సమాచార మార్పిడి ఆకస్మికంగా.. నియంత్రణ లేకుండా పెరిగితే మూర్ఛ వ్యాధి వస్తుందని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ తెలిపారు. నేషనల్ ఎపిలెప్సీ డే (మూర్ఛవ్యాధి దినం) సందర్భంగా కొత్తపేటలోని లలితా హాస్పిటల్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన మూర్ఛవ్యాధిపై అవగాహనా సదస్సులో ఆమె ప్రసంగించారు. పుట్టుక సమయంలో మెదడుకు గాయాలు కావడం, అభివృద్ధి లోపాలు, మెదడు ఇన్ఫెక్షన్లు, తల గాయాలు, పక్షవాతం, బ్రెయిన్ ట్యూమర్లు, వారసత్వ కారణాల వల్ల మూర్ఛలు రావచ్చని చెప్పారు. వ్యాధిగ్రస్థులు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడితే వ్యాధిని పూర్తి నియంత్రణలో ఉంచుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా మూర్ఛవ్యాధిలో రకాలు, కారణాలు, ప్రథమ చికిత్స, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యూ.వీరమ్మ, డాక్టర్ ఉషా కిరణ్, డాక్టర్ అజ్మా, డాక్టర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు.


ప్రసంగిస్తున్న న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ

యాంటీ బయోటిక్స్ మితిమీరి వినియోగంతో అనర్థాలు

- డాక్టర్ రమణ యశస్వి

గుంటూరు మెడికల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలు విచ్చలవిడిగా యాంటీ బయోటిక్స్ మందులను వాడటం వల్ల వ్యాధులు నివారించే సహజ వ్యాధి నిరోధక లక్షణం క్షీణిస్తుందని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తెలిపారు. గుంటూరు వైద్య కళాశాల ఫార్మా కళాశాల మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఫార్మా కళాశాల, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ జీజీహెచ్ నర్సింగ్ సిబ్బంది, ఫార్మా విద్యార్థులకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ ఈ ఏడాది యాంటీ బయోటిక్స్ వాడకాన్ని తగ్గించేందుకు వర్తమానాన్ని కాపాడుకుందాం, భవిష్యత్తును భద్రపరుద్దాం అనే నినాదం ఇచ్చినట్లు ఆయన వివరించారు. వారం పాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. యాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకాన్ని నిరోధించేందుకు తమ వంతు కృషి చేస్తామని వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.



ఏఎంఆర్ ర్యాలీలో ప్రసంగిస్తున్న డాక్టర్ రమణ యశస్వి


బయోకెమిస్ట్రీ విభాగం ప్రారంభిస్తున్న డాక్టర్ సుందరాచారీ

మెడికల్ కాలేజీలో ఆధునీకరించిన విభాగాలు ప్రారంభం

గుంటూరు మెడికల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గుంటూరు మెడికల్ కాలేజీలో 1975వ సంవత్సరం బ్యాచ్ వైద్య విద్యార్థులు అందించిన విరాళంతో ఆధునీకరించిన ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ విభాగాలను బుధవారం జీఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌వి సుందరాచారి ప్రారంభించారు. కాలేజీ అభివృద్ధికి సహకరించిన పూర్వ విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరు మెడికల్ కాలేజీ ఎంతో మంది ఉత్తమ వైద్యులను సమాజానికి అందించిదని, ఇటువంటి తమ మాతృ విద్యా సంస్థకు తమ వంతు సేవ చేయడం ఆనందంగా ఉందని 1975 బ్యాచ్‌కు చెందిన దాత డాక్టర్ చేబ్రోలు విశ్వేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో 1975 బ్యాచ్ పూర్వ విద్యార్థులు డాక్టర్ కేపీ సీతారామ్, డాక్టర్ శివదేవ ప్రసాద్, డాక్టర్ ఉమాశంకర్‌తో పాటు కాలేజీ వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ డీ శ్రీధర్ (అడ్మిన్), డాక్టర్ మాధవి (అకడమిక్), ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ విభాగాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 1959 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం...

గుంటూరు వైద్య కళాశాలలో 1959వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురువారం నగరంలో నిర్వహిస్తున్నారు. 60 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత మొట్టమొదటిసారిగా ఈ బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం బృందావన్ గార్డెన్స్‌లోని కేపిటల్ హోటల్‌లో రీయూనియన్ సమావేశం నిర్వహిస్తున్నారు. గురువారం జరిగే రీయూనియన్‌కు 25 మంది వైద్యులు, వారి కుటుంబసభ్యులు హాజరవుతున్నట్లు నాటి బ్యాచ్‌కు చెందిన సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎన్‌వీ రమణారావు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

- కలెక్టర్‌కు దళిత సంఘాల వినతి

గుంటూరు (తూర్పు), నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ చట్టం కింద నమోదైన హత్య, బలవన్మరణం కేసుల్లో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే మంజూరు చేయాలని దళిత నాయకులు కలెక్టర్ తమీమ్ అన్సారియాను కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో ఆమెకు వినతి పత్రం అందజేశారు. పెదనందిపాడులో ఎస్సీ, ఎస్టీ హత్య కేసులో హతుడు మాలే శివన్నారాయణ కుటుంబసభ్యులకు ఇంతవరకు ప్రభుత్వ ఉద్యోగం, పెన్షన్ ఇంటి స్థలం, వ్యవసాయ భూమి మంజూరు చేయలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గుంటూరు అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన జొన్నలగడ్డ శ్రీకాంత్, కారంశెట్టి ఆనందరావు, చేబ్రోలు పోలీస్‌స్టేషన్ కొండ్రు కుమార్ కేసుల్లో కేవలం ఎఫ్‌ఐఆర్ స్టేజ్ చార్జీషీట్ రిలీఫ్ మాత్రమే ఇచ్చారని వివరించారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, న్యాయవాదులు భూపతి సునీల్ కుమార్, పొందుగుల ప్రకాష్, కాకుమానురవి, నాగేంద్ర తదితరులు ఉన్నారు.

విశాలంధ్ర పుస్తక ప్రదర్శన ప్రారంభం

గుంటూరు (తూర్పు), నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక లాడ్జి సెంటర్‌లోని ఏఎల్ బీఈడీ కళాశాల ఆవరణలో డిసెంబరు 15వ తేదీ వరకు నిర్వహించే విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి బుధవారం ప్రారంభించారు. పుస్తక ఆవరణలో అందుబాటులో ఉంచిన పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ, పుస్తకం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. పుస్తక పఠనం ప్రాధాన్యం అందరికీ తెలిసేలా విశాలాంధ్ర బుక్ హౌస్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జంగాల అజయ్‌కుమార్, కోట మాల్యాద్రి, వెలుగూరి రాధాకృష్ణమూర్తి, ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, గుంటూరు విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ శ్రీనివాసరావు, విశాలాంధ్ర జిల్లా ఇన్‌చార్జి వీఎల్ నరసింహారావు, ప్రోగ్రెసివ్ ఫోరం నాయకుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

రుణగ్రహీతలను బెదిరిస్తే కఠిన చర్యలు

- రికవరీ ఏజంట్లకు సౌత్ డీఎస్పీ భానోదయ హెచ్చరిక


సమావేశంలో మాట్లాడుతున్న సౌత్ డీఎస్పీ భానోదయ

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రికవరీ ఏజంట్లు రుణగ్రహీతలను బెదిరించినా, అభ్యంతరకర భాష ఉపయోగించినా కఠిన చర్యలు తప్పవని సౌత్ డీఎస్పీ భానోదయ హెచ్చరించారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల యజమానులు, రికవరీ ఏజెంట్లతో పోలీస్ కల్యాణ మండపంలో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి నల్లపాడు సీఐ కె.వంశీధర్ అధ్యక్షత వహించగా సౌత్ డీఎస్పీ బానోదయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రుణగ్రహీతలను ఉదయం 7.00 గంటల నుంచి సాయంత్రం 7.00 గంటల వరకు మాత్రమే సంప్రదించాలన్నారు. రుణగ్రహీతలను గౌరవంగా చూడాలని, మర్యాదగా ప్రవర్తించాలని చెప్పారు. అభ్యంతరకర భాష, బెదిరింపు, వేధింపులకు పాల్పడరాదన్నారు. రుణగ్రహీతల అనుమతి లేకుండా వారి రుణ వివరాలను ఇతరులకు వెల్లడించరాదన్నారు. తమ పేరు, బ్యాంక్ పేరు ఉన్న గుర్తింపు కార్డు తప్పనిసరిగా ధరించాలన్నారు. రుణగ్రహీతలను వేధిస్తే వారు సంబంధిత బ్యాంకుకు లేదా అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు చేయవచ్చనే విషయాన్ని ఏజెంట్లు గమనించాలన్నారు. ఏజెంట్లు స్వయంగా ఆస్తి జప్తు చేయరాదన్నారు. ఆస్తి జప్తు కోర్టు ఆదేశాలతో మాత్రమే సాధ్యమన్నారు.

పేదల హృదయాల్లో నిలిచిన ఇందిరాగాంధీ

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు అన్నారు. ఇందిరాగాంధీ 108వ జయంతి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. అనంతరం ఈశ్వరరావు మాట్లాడుతూ, ఇందిరాగాంధీ ఎంతో ధైర్యశాలి అని, ఆమె సాహసోపేతమైన పాలనతో దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల్లో ఒకరైన ఇందిరా గాంధీ, దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిక్కా సునీల్, యన్నం సుధీర్ బాబు, బోడపాటి నాగేశ్వరావు, అంబటి రాతయ్య, కారుమూరి పరిశుద్ధ రావు, బోడపాటి శ్రీనివాస్ రావు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

30న కళాదర్బార్ స్వర్ణోత్సవాలు

గుంటూరు(తూర్పు), నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కళాదర్బార్ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 30వ తేదిన గుంటూరు శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో స్వర్ణోత్సవాలను నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పొత్తూరి రంగారావు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బుధవారం వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు. 30న జరిగే గోల్డెన్ ఐకాన్ అవార్డు అచీవర్స్ పేరున సినీ నిర్మాతలను, కళాకారులను, ది ప్రైడ్ ఆఫ్ ఆంధ్రా ఐకాన్ అచీవర్స్ పేరున వివిధ రంగాలలో సేవలందించిన ప్రముఖులకు పురస్కారాలను అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయకులతో సినీ సంగీత విభావరీ, వయోలిన్ కచేరి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేకల రవీంద్రబాబు, యశోద కృష్ణ, చంద్రబాబు, జొన్నలగడ్డ వెంకటరత్నం, బాబురావు, అబ్దుల్ ఖాదర్, సుధీర్ బాబు, హనుమాన్‌సింగ్, ధర్మసింగ్, సత్తార్ పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

గుంటూరు (విద్య) నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సమాజంలో అన్ని రంగాల అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ నాగరాజ లక్ష్మి అన్నారు. అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి సదస్సులో నాగరాజ లక్ష్మి మాట్లాడుతూ, మహిళా శక్తి అత్యున్నతమైందని, అంతరిక్షం, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కీలక భూమి క పోషిస్తున్నారని అన్నారు. మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముట్టినేని శివలీల మాట్లాడుతూ, మహిళలు న్యాయపరమైన అంశాలు తెలుసుకొని ప్రజల్ని చైతన్యవంతం చేయాలని సూచించారు. ఇంటర్ బోర్డు ఆర్ఐవో జి.సునీత మాట్లాడుతూ, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి, సరోజినీ నాయుడు, ఇందిరాగాంధీ, సునీత విలియమ్స్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని మహిళలు ఎదగాలని సూచించారు. విద్యార్థినులకు పోటీలు నిర్వహించారు.

యువత నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): యువత తమకు ఆసక్తి కలిగిన రంగాలలో నైపుణ్యాలను మెరుగుపరుచుకోవటంపై దృష్టి సారించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రోగ్రాం మేనేజర్ టి.అశోక్‌కుమార్ సూచించారు. అరండల్ పేటలోని ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ భవన్‌లో యువతకు ఉద్యోగ ఉపాధి నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ, యువత భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుకోవాలో అవగాహన కల్పించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సీఈవో అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ, యువత వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ నిరంతర విద్యార్థుల్లా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ సూపరింటెండెంట్ నాగరాణి, మెప్మా ఎల్‌ఈఎల్‌హెచ్ జయకుమార్, గుంటూరు జిల్లాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ నిర్మల, సిటీ కోఆర్డినేటర్ రవితేజ, పలువురు నిరుద్యోగ యువత హాజరయ్యారు.

రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించాలి : ఈశ్వరయ్య

అమరావతి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : అమరావతిలో రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి బుధవారం ఆయన లేఖ రాశారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, సీఆర్‌డీఏ నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం తగదన్నారు. భూములిచ్చిన రైతులకు వార్షిక కౌలు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యమాల్లో పాల్గొన్న రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని కోరారు. రాజధాని ప్రాంత పరిధిలోని 29 గ్రామ పంచాయతీలకు పదేళ్లుగా ఎన్నికలు నిర్వహించని కారణంగా 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో ఆయా గ్రామాల అభివృద్ధి ఆగిపోయిందని వివరించారు. అమరావతి రైతులతో సీఎం చంద్రబాబు నేరుగా సమావేశం నిర్వహించాలని ఈశ్వరయ్య కోరారు.

నగరంలో జనసేన పార్టీని బలోపేతం చేద్దాం : గాదె

గుంటూరు మెడికల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు జన సైనికులు కృషి చేయాలని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పదవ డివిజన్ అధ్యక్షుడు దాసరి అశోక్, సీనియర్ నాయకుడు పసుపులేటి ఆంజనేయులు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పాత గుంటూరు సుద్దపల్లి డొంక సెంటర్‌లో బుధవారం ఉదయం నిర్వహించిన "చాయ్ విత్ జనసైనిక్స్" కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజల్లో మమేకమవుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని గాదె సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శిఖా బాలు, నక్కల వంశీ, కొండూరు కిషోర్ కుమార్, మేకల రవీంద్ర బాబు, తొమ్మిదో డివిజన్ అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్, 11వ డివిజన్ అధ్యక్షుడు గుండ్రేడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

23న జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు

గుంటూరు (విద్య), నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను ఈ నెల 23న తెనాలిలో నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి 60 టీములు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యాయని, 15 వేల మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణలో జన విజ్ఞాన వేదిక సభ్యులు డి.వెంకటరావు, జాన్ బాబు, పి.రమేష్, బి.ప్రసాద్, వివికే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు బ్యాంక్ కాలనీ రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన దేవి ప్రత్యూష ఎంబీఏ వరకు చదువుకొని ప్రస్తుతం హైదరాబాద్‌లో కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. గత అక్టోబరు నెలలో అరండల్ పేట 6/1 లైనుకు చెందిన పఠాన్ గోకుల్‌కృష్ణ తో వివాహం జరిగింది. ఉదయం బకెట్‌లో హీటర్‌తో తన భర్త స్నానానికి నీళ్లు వేడి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో స్పృహ కోల్పోగా చికిత్స నిమిత్తం ప్రైవేట్ హాస్పిటల్ తరలించగా అప్పటికే చనిపోయినట్లుగా మృతురాలి తండ్రి వెంకట సుబ్రహ్మణ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఐ వెంకటరావుకు పోలీస్ లాంచనాలతో అంత్యక్రియలు

అనారోగ్యంతో మృతి చెందిన ఎస్ఐ వెంకటరావు భౌతికకాయానికి పోలీస్ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ విభాగం తరపున ఎస్ఐ భౌతికకాయానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.లక్ష నగదును కూడా ఆయన సతీమణి రమాదేవికి అందించారు. ఎస్ఐ వెంకటరావు భౌతికకాయానికి పోలీస్ గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో బాషాతో పాటు జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మయ్య, కరిముల్లా, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ మద్యపానంపై కేసు నమోదు

కేవీపీ కాలనీ వీఐపీ రోడ్డు పక్కన కూర్చొని మద్యం సేవిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఆటంకం కలిగిస్తున్న ఐదుగురు వ్యక్తులపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం

- పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీకీ కార్యకర్తలే నిజమైన బలమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. నగరంలోని తన కార్యాలయంలో బుధవారం ఆమె కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ, ప్రతి బుధవారం కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. 33వ డివిజన్‌కు చెందిన యూనిట్, బూత్ ఇంచార్జీలతో కూడా ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను విన్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జీపై జరుగుతున్న దుష్ప్రచారం నిరాధారమైందని, దీనిపై కొంతమంది వ్యక్తులు వారి రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు కొంత అసౌకర్యం సహజమని, దాన్ని పెంచి చూపుతూ ప్రజల్లో అపోహలు సృష్టించడం తగదని అన్నారు. కొన్ని షాపుల సమస్యలను వైసీపీ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం భూతద్దంలో పెట్టి పెద్దగా చూపుతున్నారని ఎమ్మెల్యే మాధవి చెప్పారు.


కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

వైసీపీ నేర ముఠాకు జగన్ పాఠాలు

- ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నేరాలకు పాల్పడడం, నేరస్థులను ప్రోత్సహించడాన్ని వైసీపీ నేర ముఠాకు జగన్ నేర్పిన పాఠాలని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు విమర్శించారు. సతీష్ కుమార్ అనుమానాస్పద మృతిపై సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు కాబట్టే కారుమూరి వెంకటరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. వెంకటరెడ్డికి అంబటి రాంబాబు వత్తాసు పలుకుతున్నారంటే దోషులను తప్పించే కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. పరకామణిలో సాక్ష్యాలను తారుమారు చేసి.. భూమన, వైవీ సుబ్బారెడ్డిని రక్షించేందుకే సతీష్ కుమార్‌ను హత్య చేశారన్నారు. హత్యలు చేయడం సీబీఐ ఎంక్వయిరీ అని అడగడం వైసీపీ నాయకులకు అలవాటేనన్నారు. త్వరలోనే సాక్ష్యాలు, ఆధారాలు ప్రజల ముందుకు రాబోతున్నాయని నిందితులకు శిక్షలు తప్పవని మాణిక్యరావు స్పష్టం చేశారు.

పెట్టుబడులతో అగ్రస్థానంలో రాష్ట్రం

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేశ్ కుమార్


డాక్టర్ కత్తెర సురేష్ కుమార్

గుంటూరు సిటీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడానికి అమరావతికి పెట్టుబడుల వరదలు పారిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేశ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, యువత భవితను దృష్టిలో ఉంచుకొని అందరికీ ఉద్యోగాలు కల్పించాలనే ధ్యేయంతో విదేశీ పర్యటనలు చేసి పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చారని చెప్పారు. మంత్రి లోకేశ్ కూడా కష్టపడి అనేక కంపెనీలతో మాట్లాడి రాష్ట్రంలో పెట్టుబడులు సాధించారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని ప్రాంతం నిర్వీర్యం అయిందన్నారు. నేడు రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షం విమర్శలు చేయడం సిగ్గుచేటని సురేశ్ కుమార్ పేర్కొన్నారు.

హియిరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయీస్ కార్యవర్గం ఎన్నిక

గుంటూరు(తూర్పు), నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏపీ ఎన్జీవో కల్యాణ మండపంలో బుధవారం ఏపీ హియిరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా ఏపీ ఎన్జీవో జిల్లా సంయుక్త కార్యదర్శి బి.కృష్ణ కిషోర్, కె.విజయబాబు వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా ఏ.వెంకటరెడ్డి, సహ అధ్యక్షుడిగా విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కె.రాజీవ్, కార్యదర్శిగా కె.గోపీచంద్, నిర్వహణ కార్యదర్శిగా భువన్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా విజయ్ ప్రసాదు, కోశాధికారిగా రవికిషోర్, మహిళా కార్యదర్శిగా వెంకట సరిత, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సుబ్బలక్ష్మి, శ్రీనివాస్, నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం సభ్యులకు ఏపీ ఎన్జీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్ షరీఫ్, నగర అధ్యక్షుడు ఎస్‌పీఎస్ సూరి పాల్గొని నూతన సభ్యులను సత్కరించారు.

ముకుందమాలపై ప్రవచనం

గుంటూరు(తూర్పు), నవం బరు 19 (ఆంధ్రజ్యోతి): బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర దేవాలయం అన్నమయ్య కళావేదికపై బుధవారం ముకుందమాలపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటి సభ్యులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్తికమాసం హరి, హరనామ స్మరణకు అత్యంత విశిష్టమైందని ప్రముఖ సాహితీవేత్త సారస్వత కళానిధి ఆచార్య వెలువోలు నాగరాజ్యలక్ష్మీ అన్నారు. శివ, కేశవ నామాలు రెండు పవిత్రమైనవని, ఏ నామాన్ని జపించినా జీవుడు సద్గతిని పొందగలడని వివరిస్తూ సంస్కృతంలో స్తోత్ర రాజంగా పేరు పొందిన కులశేఖరాళ్వారుల వారి ముకుందమాల స్తోత్రంలోని భక్తి తత్పరతను సోదాహరణంగా వివరించారు.

యువకుడి అదృశ్యం

గుంటూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : శ్రీలక్ష్మీనగర్‌కు చెందిన గోవర్ధన్‌రెడ్డి రెండో పెళ్ళి చేయడంలేదనే మనస్తాపంతో అదృశ్యమయ్యాడు. గోవర్ధన్‌రెడ్డికి గతంలోనే వివాహమైంది. భార్యాభర్తల మధ్య గొడవ వలన ఆయన భార్య ఇద్దరు పిల్లలను తీసుకొని వేరుగా ఉంటుంది. రెండవ వివాహం చేయమని 18న సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడు. దీంతో తల్లి జ్యోతి ఫిర్యాదుపై నగరంపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భవానీపురంలో యువతి...

భవానీపురంనకు చెందిన ఓ యువతి అదృశ్యమైంది. జగ్గవరపు నాగమ్మ భవానీపురం మెయిన్ రోడ్డులో నివాసం ఉంటుంది. నాగమ్మకు ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు సంతానం ఉన్నారు. నాగమ్మ కుమార్తె ప్రమీల చనిపోయింది. ప్రమీల కుమార్తెను నాగమ్మ తమ వద్ద ఉంచుకుంది. అయితే ఆ యువతి 17న సాయంత్రం నుంచి కనిపించకుండా ఎటో వెళ్లిపోయింది. నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.810/2025 in O.S.96/2019
Between:
1)M/s.Ruchi Soya Industries Ltd., at present Patanjali Foods Ltd, Rep. by resolution professional Mr. Shailendra Ajmera, Rep by his G.P.A Holders (In this place proposed party "Patanjali Foods Ltd. Indore, 601, part-B-2, 6th Floor, Metro Tower, Vijaynagar, AB Road, Indore. 452010. rep by Managing Director Ram Bharat)
2)Gullipalli Chandra Sekhara rao, S/o. Ramana Murthy, age 48 yrs, W/a Manager (HR) in M/s. Patanjali Foods ltd, Ampapuram (v), Krishna District. ...Petitioners
vs
M/s.K.S.V.Jogeswari Palm Oil Mill, rep by its Authorized Person M/s. K.Jayasree and 2 Others ...Respondents
To,
R2)The Commissioner of Horticulture, O/o.Commissioner of Horticulture, T.T.P.C. Building 1st floor,old market yard, chuttugunta (Beside mini rythu bajar), Guntur.
R3)The Agricultural Production Commissioner and Spl.Chief Secretary to Govt.,(Agriculture) Room No.101, Ground Floor, Block No-4, Secretariate, Velagapudi, Guntur.
పై నెంబరు పిటిషన్/గ్రంథములో శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు Notices జారీ చేసినప్పటికీ మీరు తీసుకొననందున మీకు Notices paper publication ద్వారా జారీ చేయించియున్నారు. పై నెంబరు కేసు పై కోర్టు వారి ఎదుట ది.24-11-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున మీరు స్వయంగా కానీ, మీ Advocate గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు హాజరై మీ అభ్యంతరములను తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
K.V.Rayudu, Advocate
Peddapuram, Cell: 92471 24466

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.809/2025 in O.S.96/2019
Between:
1)M/s.Ruchi Soya Industries Ltd., at present Patanjali Foods Ltd, Rep. by resolution professional Mr. Shailendra Ajmera, Rep by his G.P.A Holders (In this place proposed party "Patanjali Foods Ltd. Indore, 601, part-B-2, 6th Floor, Metro Tower, Vijaynagar, AB Road, Indore. 452010. rep by Managing Director Ram Bharat)
2)Gullipalli Chandra Sekhara rao, S/o. Ramana Murthy, age 48 yrs, W/a Manager (HR) in M/s. Patanjali Foods ltd, Ampapuram (v), Krishna District. ...Petitioners
vs
M/s.K.S.V.Jogeswari Palm Oil Mill, rep by its Authorized Person M/s. K.Jayasree and 2 Others ...Respondents
To,
R2)The Commissioner of Horticulture, O/o.Commissioner of Horticulture, T.T.P.C. Building 1st floor,old market yard, chuttugunta (Beside mini rythu bajar), Guntur.
R3)The Agricultural Production Commissioner and Spl.Chief Secretary to Govt.,(Agriculture) Room No.101, Ground Floor, Block No-4, Secretariate, Velagapudi, Guntur.
పై నెంబరు పిటిషన్/గ్రంథములో శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు Notices జారీ చేసినప్పటికీ మీరు తీసుకొననందున మీకు Notices paper publication ద్వారా జారీ చేయించియున్నారు. పై నెంబరు కేసు పై కోర్టు వారి ఎదుట ది.24-11-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున మీరు స్వయంగా కానీ, మీ Advocate గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు హాజరై మీ అభ్యంతరములను తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
K.V.Rayudu, Advocate
Peddapuram, Cell: 92471 24466

రక్తికట్టిన రాచగావు

ప్రారంభమైన వీరారాధన ఉత్సవాలు



కారంపూడి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పల్నాటి వీరారా ధన ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారిని ఆయన ఇంటి దగ్గర నుంచి వీరాచారవంతులు ఊరేగింపుగా వీర్ల దేవాలయానికి తీసుకొచ్చారు. పలు జిల్లాల నుంచి వచ్చిన వీరాచారవంతులు తమ ఆయుధాలను నాగులేటిలోని గంగధార మడుగులో స్నానమాచరింపజేసి నూతన వస్త్రాలను అలంకరింపజేసి వీరుల ఆలయంలో ఉంచి పూజలు జరిపారు. పూజల అనంతరం పీఠాధిపతి కోటగోడ ముఖద్వారంపై ఎర్రజెండా ఎగరవేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆనాడు మాచర్ల, గురజాల రాజులు యుద్ధానికి సిద్ధం కమ్మని యుద్ధభూమిలో ఎర్రజెండా ఎగరవేయడాన్ని సూచికగా పీఠాధిపతి ఎర్రజెండాను ఎగరవేశారు. అనంతరం రాచగావు మంటపంలో పీఠాధిపతిని కంకణధారిని చేశారు. మేకపోతును గావు పట్టినట్టు నాటకీయంగా నిర్వహించారు. వీరావిద్యావంతులు మంటపంలో రాచగావు కథను గానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఠం నిర్వాహకుడు బొగ్గరం విజయ్‌కుమార్ అయ్యవారు, గ్రామ పెద్దలు, వీరాచారవంతులు పాల్గొన్నారు.

పల్నాటి చరిత్ర ఘనమైంది


● ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

పల్నాటి చరిత్ర ఎంతో ఘనమైందని, ఇక్కడి చారిత్రక చిహ్నాలను భద్రపరిచి భావితరాలకు అందిద్దామని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం కారంపూడిలో వీరారాధన ఉత్సవాలలో ఆయన హాజరై అంకాళమ్మ, చెన్నకేశవస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, 1184లో జరిగిన పల్నాటి యుద్ధానికి శైవ, విష్ణు మతాల సంఘర్షణే కాకుండా రాజ్యకాంక్ష, దాయాదుల పోరు దాగి ఉందన్నారు. మహాభారతంలో పాచికల ఆటలో రాజ్యాన్ని పోగొట్టుకొని పాండవులు అరణ్య వాసానికి వెళ్లినట్లే, కోడి పందేలలో నాగమ్మ కుయుక్తులతో ఓడి మాచర్ల రాజ్యాన్ని వదిలి మలిదేవరాజు అరణ్య వాసానికి వెళ్లారన్నారు. ఆనాటి రాజులు యుద్ధభూమిగా కారంపూడిని ఎంచుకొని 18 రోజులపాటు ఉద్యమం సాగించి వీరులయ్యారన్నారు. ఆ వీరులకే ఉత్సవాలు జరపడం కొన్ని వందల సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోందన్నారు. బ్రహ్మానాయుడు గుత్తికొండ బిలానికి తపస్సుకు వెళుతూ బ్రాహ్మణులైన పిడుగు వంశం వారిని పీఠాధిపతులుగా వంశపారపర్యంగా నిర్ణయించి వెళ్లడంతో వారే ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వెంట గురజాల డీఎస్పీ జగదీష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, టీడీపీ యువనేత గౌతమ్‌రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, కజ్జం సైదయ్య, కొమెర అనంతరాములు, బొల్నేడి శ్రీనివాసరావు, చప్పిడి రాము, కర్నా సైదారావు, బూసా రామాంజనేయులు, సర్పంచ్ సరస్వతి బాలు నాయక్, ఉన్నం లక్ష్మీనారాయణ, బొమ్మిన శేషగిరిరావు, కలికల బాలకృష్ణ, తోట అల్లయ్య, ఎస్పీఆర్ కృష్ణ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ వాసు తదితరులు ఉన్నారు.



ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

బై.. బై.. అమెరికా



అమెరికాలో విదేశీ ఉద్యోగులపై ఆంక్షలు, వీసా నిర్ణయాల్లో మార్పులు, చిన్నా చితక తప్పులకు కూడా కఠిన చర్యలు.. ఈ పరిస్థితులు ఎన్నో భారతీయ కుటుంబాలను మరోసారి ఆందోళనలోకి నెడుతున్నాయి. అమెరికా ఉద్యోగ ప్రపంచం కలలను నెరవేర్చుకో వాలనుకున్న వేలాది మందిలో పల్నాడు, గుంటూరు జిల్లాకు చెందిన కొందరు యువకులు గత కొన్నేళ్లుగా అమెరికాలో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడే ఆలోచనలో ఉన్నారు. కానీ వీసా ప్రమాణాలపై అమెరికా ప్రభుత్వం తీసుకున్న కఠిన నియమా లు, చిన్న తప్పుకి కూడా కఠినంగా స్పందిస్తున్న ఇమ్మిగ్రేషన్ అధికారుల తీరు వారి కలలను తలకిందులు చేసింది.

- చిన్న తప్పులకు పెద్ద శిక్షలు వేస్తున్న అగ్ర దేశం
- ఆందోళనతో స్వదేశానికి తిరిగి వస్తున్న యువత
- అమెరికా ప్రభుత్వ నిర్ణయాలతో తలకిందులైన జీవితాలు
- తల్లిదండ్రుల్లో ఆవేదన.. యువతలో ఆందోళన
- భవిష్యత్తుపై అంతులేని మదనంలో యువకులు

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

అమెరికాలో వీసా పొడిగింపులు, నియమావళిలో మార్పులు, ఉద్యోగ ధ్రువీకరణలో ఏ చిన్న లోపం ఉన్నా అది పెద్ద సమస్యగా మారుతోందని అక్కడి ఇండియన్ కమ్యూనిటీ చెబుతోంది. దరఖాస్తుల్లో చిన్న వివరాలు తప్పిపోయినా, ప్రాజెక్టు వివరాలు మ్యాచ్ కాకపోయినా, అదనపు స్పష్టీకరణ ఇచ్చినప్పటికీ వీసాలు రద్దు కావడం వంటి అనుభవాలతో చాలామంది భారతీయులు స్వదేశం చేరుతున్నారు. ఉద్యోగంలో మార్పులు, కంపెనీ డాక్యుమెంటేషన్‌లో చిన్న అస్పష్టత, వర్క్ పర్మిట్ రెన్యువల్‌లో ఆలస్యం వంటి ఈ చిన్న విషయాలే పెద్ద సమస్యగా మారి, వారి వీసాలు ప్రశ్నార్థక స్థితికి చేరాయి. చివరకు వారికి స్వదేశం రావడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది.

పెరుగుతున్న తిరిగొస్తున్న వారి సంఖ్య

ఇటీవలి నెలల్లో వీసా ప్రక్రి య కఠినతరం కావడంతో అమెరికా నుంచి భారత్ తిరిగొస్తున్న భారతీయుల సంఖ్య పెరుగుతోందని ఇండియన్ కమ్యూనిటీ అసోసియేషన్లు చెబుతున్నాయి. కొంత మందికి వీసా రెన్యువల్‌లో సమస్యలు, మరికొంత మందికి ఉద్యోగ మార్పుల కారణంగా డాక్యుమెంటేషన్ ఇష్యూలు, మరికొందరికి ఇమ్మిగ్రేషన్ వేలిముద్రలు, అడ్రస్ అప్‌డేట్స్ వంటి చిన్న పొరపాట్లే పెద్ద అడ్డంకులుగా మారుతున్నాయి. ట్రంప్ పాలసీల ప్రభావం, అక్రమ వలసలపై మరింత కఠిన వైఖరి, ఇవి కలిపి చాలా మంది భారతీయులకు అస్థిరత కలిగిస్తున్నాయి. అమెరికాలో చదువుకుంటున్న విద్యార్థులే కాక, ఐటీ, హెల్త్‌కేర్, రీసెర్చ్ రంగాల్లో పనిచేసే చాలా మందికి వీసా నిర్ణయాలు ఇప్పుడు భయం కలిగిస్తున్నాయి. ఇక ముందేమవుతుందో తెలియని పరిస్థితి కన్నా స్వదేశం వస్తేనే మనసు ప్రశాంతంగా, తాము సురక్షితంగా ఉండగలమని పలువురు భావిస్తున్నారు.

● విద్యా రుణం సంగతి...

పిల్లలు విదేశాలకు వెళ్తున్నారన్న ఆనందంతో తల్లిదండ్రులు బ్యాంకుల్లో రూ. లక్షలు విద్యారుణం తీసుకున్నారు. అక్కడ ఏదో ఒక ఉద్యోగం చేసి ప్రతి నెల ఎంతో కొంత జమ చేసేవారు. ఇప్పుడు పూర్తిగా ఇంటికి వచ్చేస్తే అన్న ప్రశ్నకు ఇటు తల్లిదండ్రులు, అటు యువకుల వద్ద సమాధానం లేదు. ఉన్న ఆస్తిని అమ్మి ఆ రుణం చెల్లిస్తామని తల్లిదండ్రులు చెబుతున్నారు. పిల్లలు తమ కళ్ల ముందుంటే చాలని అంటున్నారు. అదీ నిజమేగా దేశం కాని దేశంలో పొరపాటున ఇరుక్కు పోతే చచ్చేంత పని అవుతుంది. అటువంటి ఆపద రాక ముందే మేలుకుంటే మంచిదే కదా..!

● నీరు గారిన ఆశలు

అమెరికాలో స్థిరపడాలన్న ఆశలు నీరుగారి అక్కడి నుంచి భారతదేశానికి తిరిగొచ్చిన యువకుల కుటుంబాల్లో తీవ్ర ఆవేదన కనిపిస్తుంది. అదే సమయంలో పిల్లలు తమ దగ్గరలోనే ఉన్నారనే ధైర్యం వారిలో ఉంటోంది. ఇలా రెండు రకాల భావోద్వేగాల మధ్య పెద్దలు నలిగిపోతుంటే.. మళ్లీ విదేశాల్లో ఉద్యోగం సాధించాలా? లేక ఇక్కడే కొత్త అవకాశాలు వెతుక్కోవాలా? అన్న ప్రశ్నలతో యువకులు కొత్త జీవన ప్రణాళికలు రచిస్తున్నారు.

లెక్కే లేదు..అమలు ఇంకెక్కడ?

(5వ పేజీ తరువాయి)

రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో కమిటీలు వేసి చేతులు దులుపుకుంటే, చాలా మున్సిపాలిటీల్లో వీధి కుక్కలు, పెంపుడు కుక్కల లెక్కే సరిగా లేదంటే.. ఉత్తర్వుల అమలు తీరు ఏమేర ఉందనేది అర్థమవుతోంది.

శిథిలావస్థలో కేంద్రాలు..

స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్‌కు అవసరమైన కేంద్రాలు అందుబాటులో లేవు. ఉదాహరణకు తెనాలి పట్టణానికి సంబంధించి వ్యాక్సినేషన్, సంరక్షణ కేంద్రాన్ని రూ.12 లక్షలతో ఏడేళ్ల క్రితం కంపోస్టు యార్డులో నిర్మించారు. దీనిని సరిగా వినియోగించకపోవడంతో షెడ్‌లు శిథిల స్థితికి చేరాయి. పరికరాలు కూడా పనికి రాకుండా పోయాయి. ఇదే పరిస్థితి మిగిలిన మున్సిపాలిటీల్లోనూ ఉంది. కొన్ని మున్సిపాలిటీల్లో అసలు కేంద్రాలే ఏర్పాటు కాలేదు. ఉన్న కేంద్రాల్లో డాక్టర్లు, ఇతర సిబ్బంది నియామకం లేదు.

కమిటీలు ఇలా..

సుప్రీం ఆదేశాల మేరకు.. శునకాల నుంచి పిల్లల రక్షణకు తీసుకుంటున్న చర్యలను స్థానిక సంస్థలు వెల్లడించాలి. ఫిర్యాదులను తీసుకుని.. తక్షణం స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. నిబంధనల అమలు కోసం ఆరుగురు సభ్యులతో కమిటీ వేయాలి. పశు సంవర్ధక, వైద్య ఆరోగ్య శాఖలు, స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి సభ్యులను నియమించాలి. ఈ కమిటీలకు పురపాలికల్లో కమిషనర్, పంచయతీల్లో కార్యదర్శి చైర్మన్‌గా ఉంటారు.

- తెనాలి పట్టణంలో 1,450 వీధి కుక్కలు మాత్రమే ఉన్నాయనడం ఆశ్చర్యం కలిగించే విషయం. వీటిలో 350 కుక్కలకు మాత్రమే ఆపరేషన్లు చేయాలని ఒక లెక్క చెబుతోంది. అసలు స్టెరిలైజేషన్ పనిచేయకపోతే ఏ విధంగా మిగిలిన వాటికి వ్యాక్సిన్, ఆపరేషన్‌ల ప్రక్రియ పూర్తిచేశారనేది సందేహం.
- సత్తెనపల్లి మునిసిపాలిటీ పరిధిలో రెండు వందలకు పైగా కుక్కలకు వ్యాక్సినేషన్ పూర్తి చేశారు. మరో ఆరు వందల వరకు కుక్కలు రోడ్లపై తిరుగుతున్నాయి. సుప్రీం ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయ సారథి ఆపరేషన్ థియేటర్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నారు. ఆపరేషన్ అనంతరం కుక్కలను ఉంచేందుకు షెల్టర్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేశారు. ఈ నెల చివరిలో జరిగే కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందగానే నిర్మాణ పనులు ప్రారంభించ నున్నట్లు అధికారులు తెలిపారు.
- నరసరావుపేట మునిసిపాల్టీల పరిధిలో సమూరు 450 కుక్కలను మునిసిపాల్టీ అధికారులు గుర్తించారు. ఇప్పటికి 165 కుక్కలను పట్టి వాటికి స్టెరిలైజేషన్ చేశారు. అనంతరం వాటిని తిరిగి వాటి అసలు స్థానాల్లోనే వదులుతున్నారు. నిర్దేశిత లక్ష్యాల సాధనపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు.
- బాపట్లలో వీధికుక్కల సంతానోత్పత్తి నియంత్రణకు రైలుపేట స్మశానవాటికలో శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. రూ.6 లక్షలు వెచ్చించి షెడ్, బోన్‌లు, ఏసీ, ఆపరేషన్ పరికరాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో 1000 వీధి కుక్కలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అందులో 800 కుక్కలకు శస్త్ర చికిత్స చేసినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. అయినప్పటికీ సూర్యలంక రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, ఎల్ఐసీ కార్యాలయం రోడ్డు, జీబీసీ రోడ్డు, జమ్ములపాలెంరోడ్డు తదితర ప్రాంతాల్లో వీధి కుక్కల సంచారం ఎక్కువగా ఉంది. శానిటరి ఇన్‌స్పెక్టర్ సయ్యద్ నజీర్‌ను వివరణ కోరగా స్పష్టమైన ఆదేశాలు వచ్చిన తర్వాత షెల్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.
- అద్దంకి పట్టణంలో 420 కుక్కలు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. బుధవారం వరకు 96 కుక్కలను సత్తెనపల్లికి పంపినట్లు మున్సిపల్ కమీషనర్ రవీంద్ర తెలిపారు. వారం రోజుల్లో అన్నింటిని పట్టుకొని వ్యాక్సినేషన్ చేయిస్తామన్నారు. అయితే స్థానికుల నుంచి అభ్యంతరాలు వస్తుండటంతో ఒకింత ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తుంది. గ్రామాలలో మాత్రం అధికారులు అసలు పట్టించుకోవడం లేదు.



బాపట్ల : రైలుపేట స్మశాన వాటిక దగ్గర వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్స కోసం ఏర్పాటు చేసి ప్రత్యేక శిబిరం

రాగిశాసనంలో...శ్రీశైలం మెట్లు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

రాగి శాసనాలను డీకోడింగ్ చేయగా శ్రీశైలం ఆలయానికి మెట్లు నిర్మించినట్లు కూడా దానిలో ఉందని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్(మైసూర్) మునిరత్నం రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చెరుకుపల్లి మండలం పొన్నపల్లి అగ్రహారంలో వెలుగు చూసిన రాగి శాసనాలను సదరు వంశీయులు ఏఎస్ఐకి పంపిన సంగతి తెలిసిందే. చారిత్రక శాసనాలను డీకోడింగ్ చేసే క్రమంలో వాటిలో అనేక ఆసక్తి కరమైన అంశాలు లిఖించి ఉన్నట్లు ఏఎస్ఐ తెలిపింది. ప్రసిద్ధి చెందిన శ్రీశైలం మల్లికార్జున ఆలయానికి మెట్ల నిర్మాణం అంశం కూడా దానిలో పొందుపరచడం జరిగిందన్నారు. ఇదే కాకుండా రెడ్డి రాజుల వంశ వృక్షం వివరాలను కూడా అందులో వివరించారని, మొత్తం సంస్కృతం, తెలుగు లిపిలోనే ఇవన్నీ లిఖించారన్నారు. వేద పండితులంతా కలిసి ఈ శాసనాలను 1,405 శతాబ్దంలో అప్పటి రెడ్డి రాజులకు అందించారని, వాటిని ఆ వంశీయులు భద్రపరచి ఆర్కియాలజీ విభాగానికి అందించడం వల్ల అనేక ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయని ఏఎస్ఐ తెలిపింది. పొన్నపల్లి అగ్రహారానికి చెందిన విద్యా భాస్కర్ అందించిన చారిత్రకక రాగి శాసనాలపై మరింతగా కసరత్తు చేస్తున్నామని డైరెక్టర్ మునిరత్నంరెడ్డి వివరించారు.



ఏఎస్ఐ డీకోడింగ్ చేసిన రాగిశాసనం ఇదే

ప్రకాశం బ్యారేజీ దిగువకు 400 క్యూసెక్కులు



ప్రకాశం బ్యారేజీ దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల తగ్గించడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి స్వల్పంగా కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టు ప్రధాన వాగుల నుండి 9,293 క్యూసెక్కుల వరద నీరు బుధవారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతుండగా 400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా తూర్పు డెల్టా కాలువకు 4,154, పశ్చిమ డెల్టాకు 4,513, గుంటూరు చానల్‌కు 226 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు తెలిపారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం..

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం బుధవారం నాటికి 585.50 అడుగులు ఉంది. ఇది 298.87 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10వేలు, ఎడమ కాలువ ద్వారా 4,160, ఎస్ఎల్‌బీసీ ద్వారా 600, మొత్తం ఔట్‌ఫ్లో 14,760 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు 14,760 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతలలో..

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 41.98 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి వెయ్యి క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా రెండు వేలు, లీకుల ద్వారా 400, మొత్తం 2,400 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

గజ.. గజ...

- ఉమ్మడి జిల్లాలో పెరిగిన చలి తీవ్రత
- ఆస్తమా రోగులు, వృద్ధులు, చిన్నారుల అవస్థలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు



సత్తెనపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాల్లో వారం రోజులుగా చలి తీవ్రత అధికమైంది. చలి తీవ్రతతో ప్రజలు గజగజ వణికి పోతు న్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న రోజులు ఎలా ఉంటాయోనని భయపడు తున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న చలి గాలులతో అడుగు బయట పెట్టలంటేనే జంకుతున్నారు. చలి తీవ్రతతో వృద్ధులు, పిల్లలు, ఆస్తమా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు పొగమంచుతో కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

● రోగుల వెతలు

చిన్నారులు, వృద్ధులతో పాటు ఆస్తమా రోగులు ఓ వైపు చలికి, మరో వైపు పొగ మంచు ప్రభావంతో అల్లాడిపోతున్నారు. ఆస్తమా, గొంతు నొప్పి, జలుబు, దగ్గు, ఆయాసం కేసులు పెరుగుతున్నాయి. సీఓపీడీ, అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాస కోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్‌లు త్వరగా దాడి చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. పొగ మంచు ఫలితంగా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని, అత్యవసరమైతే తప్ప వాహనాలతో బయటకు వెళ్ళకూడదని అధికారులు చెబుతున్నారు. జాతీయ రహదారిలో రోజంతా తిరుగాడే వాహన డ్రైవర్లు మాత్రం జాగ్రత్తగా ముందుకు వెళ్లాలన్నారు. రాత్రి పొద్దు పోయాక మంచు దట్టంగా కురిసే సమయంలో పెద్ద వాహనాలను నిలిపి వేయాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ద్విచక్ర వాహనాలతో ప్రయాణించ కూడదని చెబుతున్నారు. చల్లటి గాలులకు శరీరం చల్లగా పొడిబారినట్టు మారిపోతుంది. పెదాలు పగిలిపోయి ముఖం కాంతిహీనంగా తయారవుతుంది. అరికాళ్ళ పగుళ్ళు ఏర్పడతాయి. శరీరంలో తేమ శాతం తగ్గటంతో చర్మ రక్షణ తగ్గి దురదలు వస్తాయి. ఈ తరహా సమస్యలు దీర్ఘకాలిక రోగుల్లో మరింత ఎక్కువగా కన్పిస్తాయని వైద్యులు చెబుతున్నారు. వాతావరణ మార్పుతో వారం నుంచి రెండు వారాల పాటు ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని వారు అంటున్నారు. న్యుమోనియా, ఆస్తమా, సీఓపీడీ, గుండె వ్యాధులతో బాధ పడే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా సమస్య పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. క్రమం తప్పకుండా మందులు వాడాలని పేర్కొంటున్నారు. కాగా, సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు అక్టోబరు నెలలో జలుబు, దగ్గు, జ్వరం, ఆస్తమా సమస్యలతో 800 మంది వరకు రోగులు చికిత్స నిమిత్తం వచ్చారు.

● జాగ్రత్తలు తప్పనిసరి



చలి కాలంలో చిన్న పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇళ్ళల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటే పిల్లలు శ్వాస తీసుకోవటం ఇబ్బందిగా ఉంటుం ది. మంచుపడే సమయంలో పిల్లలను బయటకు తీసుకు వెళ్లొద్దు. తప్పనిసరైతే స్వెట్లర్లు, మంకీ క్యాపులు వాడాలి. ఇన్‌ఫెక్షన్‌లు సోకే అవకాశం ఉంటుంది. పిల్లల ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలి. తరచూ జలుబు, దగ్గు వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స చేయించాలి

-డాక్టర్ లక్ష్మణరావు, చిన్న పిల్లల వైద్యులు, ఏరియా వైద్యశాల, సత్తెనపల్లి


● వేడి నీరు తాగాలి



ఆస్తమా రోగులు, చెవి, ముక్కు, గొంతు సమస్యలతో ఉన్న వారు చలి కాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడి చేసి వడబోసుకొని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్ క్రీమ్‌లు తీసుకోవద్దు. గొంతు నొప్పి ఉన్న వారు రోజుకు రెండు సార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి.

-డాక్టర్ గిరిరాజు, ఎండీ జనరల్, ఏరియా వైద్యశాల సత్తెనపల్లి

గర్భిణీలు జాగ్రత్తలు తీసుకోవాలి



చలి తీవ్రత పెరుగుతున్నందు వల్ల ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో మహిళల్లో హార్మోన్లపై ప్రభావం పడుతుంది. థైరాయిడ్, ఎలర్జీ ఉన్న వారికి ఇది మరింత సమస్యగా ఉంటుంది. గర్భిణీల్లో బీపీ పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు బీపీ చెకప్ చేయించుకోవాలి. ప్రసవించిన మహిళలు వేడి నీరు ఎక్కువగా తీసుకోవాలి. సూర్యరశ్మి కనీసం 20 నిమిషాలు శరీరానికి తగిలేలా చూడాలి.

- డాక్టర్ సుజాత, గైనకాలజిస్టు, ఏరియా వైద్యశాల సత్తెనపల్లి

పశ్చిమ డెల్టాకు 4513 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టాకు 4513 క్యూసెక్కులనీరు బుధవారం విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 236 క్యూసెక్కులు, రేపల్లె కాల్వకు 707 క్యూసెక్కులు, తూర్పుకాల్వకు 109 క్యూసెక్కులు, పశ్చిమకాల్వకు 26 క్యూసెక్కులు, నిజాంపట్నం కాల్వకు 120క్యూసెక్కులు, కొమ్మమూరుకాల్వకు 2500 క్యూసెక్కులనీరు, విడుదల చేస్తున్నారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల యార్డులో బుధవారం జరిగిన వేలంలో 403 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్టధర రూ.11,200, గరిష్టధర రూ.13,300, మోడల్‌ధర రూ.12,800 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్టధర రూ.11,200, గరిష్టధర రూ.13,000, మోడల్‌ధర రూ.12,850 పలికాయి.

టేబుల్ టెన్నిస్‌లో భువన్ ప్రతిభ


భువన్‌ను అభినందిస్తున్న కోచ్‌లు

మంగళగిరి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో మంగళగిరి పట్టణానికి చెందిన దేవతి భువన్ అద్భుత ప్రతిభ కనబర్చాడు. ఈ పోటీల్లో భువన్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఇప్పటికే మహారాష్ట్ర, పూణె, ఢిల్లీలో జరిగిన పోటీల్లో సత్తా చాటాడు. తాజాగా విశాఖపట్నంలో జరిగిన చాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానంలో నిలవడంతో భువన్‌కు మంగళగిరి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

సైన్స్ పోటీల్లో రోహిణికి ప్రథమ స్థానం

మంగళగిరి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో విద్యాభారతి నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్ ప్రయోగాల పోటీల్లో మంగళగిరి మండలం నూతక్కి విజ్ఞాన విహార ఇంగ్లిషు మీడియం హైస్కూల్ విద్యార్థిని రోహిణి ప్రథమ స్థానం కైవసం చేసుకుందని ప్రిన్సిపాల్ వి.సురేష్ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం పాఠశాల ఆవరణలో రోహిణి అభినందన సభ ఏర్పాటు చేశారు. సైన్స్‌పై రోహిణికి ఉన్న అంకిత భావం అపూర్వమని, భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ వేణుగోపాల్‌నాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

లైంగిక నేరాలపై అవగాహన

తాడేపల్లి టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం 18 సంవత్సరాల లోపు పిల్లలపై జరిగే లైంగిక నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డైక్ సెంటర్ సైకాలజిస్టు టి.నాగకోటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ చిన్నతనం నుంచి మహిళలను గౌరవించే విధంగా చూడాల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందని చెప్పారు. లైంగిక అఘాయిత్యాలకు గురైన పిల్లల మానసిక స్థితి, అవి భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలకు దారి తీస్తాయో వివరించారు.

వీఐటీలో గ్రంథాలయ ఉత్సవాలు

తుళ్లూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వీఐటీ విశ్వవిద్యాలయ చాన్సలర్ విశ్వనాథన్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలు చదివే అలవాటును మెరుగు పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిశోధన డీన్ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.810/2025 in O.S.96/2019
Between:
1)M/s.Ruchi Soya Industries Ltd., at present Patanjali Foods Ltd, Rep. by resolution professional Mr. Shailendra Ajmera, Rep by his G.P.A Holders (In this place proposed party "Patanjali Foods Ltd. Indore, 601, part-B-2, 6th Floor, Metro Tower, Vijaynagar, AB Road, Indore. 452010. rep by Managing Director Ram Bharat)
2)Gullipalli Chandra Sekhara rao, S/o. Ramana Murthy, age 48 yrs, W/a Manager (HR) in M/s. Patanjali Foods ltd, Ampapuram (v), Krishna District. ...Petitioners
VS
M/s.K.S.V.Jogeswari Palm Oil Mill, rep by its Authorized Person M/s. K.Jayasree and 2 Others ...Respondents
To,
R2)The Commissioner of Horticulture, O/o.Commissioner of Horticulture, T.T.P.C. Building 1st floor,old market yard, chuttugunta (Beside mini rythu bajar), Guntur.
R3)The Agricultural Production Commissioner and Spl.Chief Secretary to Govt.,(Agriculture) Room No.101, Ground Floor, Block No-4, Secretariate, Velagapudi, Guntur.
పై నెంబరు పిటీషన్/గ్రంథములో శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు Notices జారీ చేసినప్పటికీ మీకు తీసుకొననందున మీకు Notices paper publication ద్వారా జారీ చేయించియున్నారు. పై నెంబరు కేసు పై కోర్టు వారి ఎదుట ది.24-11-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున మీరు స్వయంగా కానీ, మీ Advocate గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు హాజరై మీ అభ్యంతరాలను తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
K.V.Rayudu,Advocate
Peddapuram, Cell: 92471 24466

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.809/2025 in O.S.96/2019
Between:
1)M/s.Ruchi Soya Industries Ltd., at present Patanjali Foods Ltd, Rep. by resolution professional Mr. Shailendra Ajmera, Rep by his G.P.A Holders (In this place proposed party "Patanjali Foods Ltd. Indore, 601, part-B-2, 6th Floor, Metro Tower, Vijaynagar, AB Road, Indore. 452010. rep by Managing Director Ram Bharat)
2)Gullipalli Chandra Sekhara rao, S/o. Ramana Murthy, age 48 yrs, W/a Manager (HR) in M/s. Patanjali Foods ltd, Ampapuram (v), Krishna District. ...Petitioners
VS
M/s.K.S.V.Jogeswari Palm Oil Mill, rep by its Authorized Person M/s. K.Jayasree and 2 Others ...Respondents
To,
R2)The Commissioner of Horticulture, O/o.Commissioner of Horticulture, T.T.P.C. Building 1st floor,old market yard, chuttugunta (Beside mini rythu bajar), Guntur.
R3)The Agricultural Production Commissioner and Spl.Chief Secretary to Govt.,(Agriculture) Room No.101, Ground Floor, Block No-4, Secretariate, Velagapudi, Guntur.
పై నెంబరు పిటీషన్/గ్రంథములో శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు Notices జారీ చేసినప్పటికీ మీకు తీసుకొననందున మీకు Notices paper publication ద్వారా జారీ చేయించియున్నారు. పై నెంబరు కేసు పై కోర్టు వారి ఎదుట ది.24-11-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున మీరు స్వయంగా కానీ, మీ Advocate గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు హాజరై మీ అభ్యంతరాలను తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
K.V.Rayudu,Advocate
Peddapuram, Cell: 92471 24466

రైతుల పురోభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు

● ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్
● రైతులకు చెక్కుల పంపిణీ


రైతులకు చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

ఫిరంగిపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రైతుల పురోభివృద్ధికి కూటమి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తున్నదని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని రేపూడి మార్కెట్ యార్డులో జరిగిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సభలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 27,452 మంది రైతులకు రూ.18,23,25,000 నగదు వారి ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. ఫిరంగిపురం మండలంలో 9,423 మంది రైతులకు రూ.1236 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా డబుల్ ఇంజన్ సర్కార్ అయిన కూటమి ప్రభుత్వం రైతులకు రెండో విడత నగదును మంజూరు చేసిందన్నారు. అంతేగాక రైతులకు సాగు నీటిని సక్రమంగా అందజేయటం, సాంకేతిక సహకారం అందించటం, ఫసల్ యోజన, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ, డ్రోన్స్ లాంటి అనేక రైతు ఉపయోగకర పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రైతులు డిమాండ్‌కు తగ్గ పంటలు వేసుకోవాలని సూచించారు. యార్డులో రైతులతో సహపంక్తి భోజనం చేయటం ఆనందంగా ఉందన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల ప్రసంగాలు రైతుల్లో చైతన్యాన్ని నింపిందన్నారు.

ఆకట్టుకున్న నవధాన్యాల చక్రం

మండల వ్యవసాయ అధికారి జే వాసంతి ఆధ్వర్యంలో నవధాన్యాల చక్రం రైతులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని చక్రం తెలియజేసింది. ముందుగా తెలుగు తమ్ముళ్ళు యార్డులో ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయగా రైతులు పీఎం, సీఎంల ప్రసంగాలను తిలకించారు. అనంతరం రేపూడి గ్రామంలోని పత్తి పంటను శ్రావణ్‌కుమార్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో కొత్తపల్లి కోటేశ్వరరావు, మండవ నరసింహారావు, కంచర్ల శివరామయ్య, నూతలపాటి రామారావు, పసల తోమాస్, బందనాథం సతీష్, నార్నెపాటి శ్రీనివాస రావు, బత్తుల వేణుగోపాల్ బాబు, ఆరే పున్నారెడ్డి, కటికల రామకోటేశ్వరరావు, తహసీల్దార్ జే ప్రసాద రావు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంతేటి బ్రహ్మయ్య, జనసేన నియోజకవర్గ కన్వీనర్ బేతపూడి విజయశేఖర్, యార్డు చైర్మన్ తడవర్తి కేశవరావు, కొలగాని కొండలు, కటికల అప్పారావు, ఏడీఏ సునీత, నల్లజర్ల రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

అన్నదాతల ఖాతాల్లో రూ.70 కోట్లు

● కలెక్టర్ తమీమ్ అన్సారియా


రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

తాడికొండ(లాంఫాం), నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో గుంటూరు జిల్లాలో 1,06,329 మంది రైతుల ఖాతాల్లో రూ.70 కోట్లు జమ చేశారని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ యోజన రెండో విడత రైతుల ఖాతాల్లో నిధులు జమచేసే కార్యక్రమాన్ని లాంఫాంలోని ఆచార్య ఎన్.జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడారు అన్నదాత సుఖీభవ కింద రూ.53.16 కోట్లు, పీఎం కిసాన్ యోజన కింద రూ.16.84 కోట్లు జమ చేశారన్నారు. వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరించేలా కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. రైతులు ఎరువుల వాడకం తగ్గించాలని ఆమె సూచించారు.

ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో 30,428 మంది రైతులకు రూ.20.07 కోట్లు అందించారన్నారు. రైతులు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరుతున్నానన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, వైస్ చాన్సలర్ శారద జయలక్ష్మీదేవి, డైరెక్టర్ జి.శివన్నారాయణ, రాష్ట్ర మాదిగ వెల్ఫేర్, కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, హజ్ కమిటీ చైర్మన్ బాషా, జడ్పీ సీఈవో జ్యోతిబసు, వ్యవసాయ శాఖ జేడీఏ నాగేశ్వరరావు, విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ సైంటిస్ట్ శ్రీలత, అధికారులు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

గుంటూరు : రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి కృషి చేస్తుందని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. నగరంలోని రింగ్ రోడ్డు సాయిబాబా రోడ్డులోని నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో డిసెంబర్ 13న జరిగే మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు.

పొగాకు విక్రయించిన రైతులను ఆదుకోవాలి

● రైతు సంఘ నాయకుడు కొల్లా రాజమోహన్


తహసీల్దార్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేస్తున్న కొల్లా రాజమోహన్, తదితరులు

కాకుమాను, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన పొగాకు రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘ నాయకుడు కొల్లా రాజమోహన్ విజ్ఞప్తి చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ ఈ ఏడాది పొగాకు రైతులు పొగాకు విక్రయించుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. పొగాకును ప్రభుత్వం ప్రకటించిన ధరకు కూడా కొనుగోలు చేయలేదన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి కొంతమంది రైతుల పొగాకును వెనక్కు పంపించారని చెప్పారు. మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు ఇప్పటివరకు ఖాతాల్లో నగదు జమ చేయలేదని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని చెప్పారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన వారిలో చుండూరి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రామకోటేశ్వరరావు, పాపారావు, మల్లికార్జున రావు, చౌదరి, తదితరులు ఉన్నారు.

గ్రంథాలయాల స్థాపకుడు వెంకటరమణ చిరస్మరణీయులు


దుగ్గిరాలలో మెహందీ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులు

దుగ్గిరాల, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు అయ్యంకి వెంకటరమణయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రొఫెసర్ బీ.లలితానంద అన్నారు. దుగ్గిరాల శాఖా గ్రంథాలయంలో జరిగిన వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లలితానంద మాట్లాడుతూ పలురకాల పుస్తకాలను, పలువురి రచనలను, చరిత్రను తరతరాలు అందించాలన్న వెంకటరమణయ్య కృషితో గ్రంథాలయాల స్థాపనకు నాంది పలికిందన్నారు. విద్యార్థినుల మెహందీ ప్రదర్శన పోటీలు ఆకట్టుకున్నాయి.

● తాడేపల్లి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి శాఖా గ్రంథాలయంలో మహిళా సాధికారతపై ప్రత్యేక కార్యక్రమం బుధవారం నిర్వ హించారు. ముందుగా భారత మొదటి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు (హరివిల్లు) నిర్వహించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ఎం జ్యోతి, డి.సునీత, టి.జయ శారద, గ్రంథాలయాధికారి పాల్గొన్నారు.

● మంగళగిరి సిటీ: నూతక్కి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. తొలుత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు జేమ్స్‌వాణి, డి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళి


ప్రత్తిపాడులో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ నిర్వాహకులు, ఉపాధ్యాయులు

మంగళగిరి, తాడేపల్లి టౌన్‌నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ నేతలు ఆమెకు ఘననివాళి అర్పించారు. మంగళగిరి పట్టణంలోని బాప్టిస్టుపేట, నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద, తాడేపల్లి ముగ్గు రోడ్డు సెంటర్లో గల ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి షేక్ సలీమ్ మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఇందిరా గాంధీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు డి.హనుమంతరావు, షేక్ మున్నీ, దర్శనపు శామ్యూల్, పీ.సుభానీ తదితరులు పాల్గొన్నారు.

● దుగ్గిరాల: స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం శానంపూడి శోభాదేవి అధ్యక్షతన ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● ప్రత్తిపాడు, పెదనందిపాడు : స్థానిక ప్రభుత్వ శాఖా గ్రంథాలయాల్లో వారోత్సవాల్లో భాగంగా బుధవారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలి : ప్రజాసంఘాల నాయకులు

పెదనందిపాడు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): టీటీడీ మాజీ ఏవీఎస్‌వో జీఆర్పీ సీఐ సతీష్‌కుమార్ మృతికి కారకులను గుర్తించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ప్రజాసంఘాల నాయకులు బుధవారం స్థానిక పాతబస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వద్దకు ర్యాలీగా వెళ్లి ఎస్ఐ మధుపవన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం సతీష్‌కుమార్ మృతిపై సీబీఐ ఎంక్వైరీ జరిపి దోషులను గుర్తించాలని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు నిజాంపట్నం సుబ్బారావు, ఐలా మాణిక్యరావు, చిన్న, సుబ్బారావు, గోపీ, వాణి తదితరులు పాల్గొన్నారు.

రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ నేత ఈశ్వరయ్య

అమరావతి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : అమరావతిలో రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబునాయుడికి బుధవారం ఆయన లేఖ రాశారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, సీఆర్‌డీఏ నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం తగదని పేర్కొన్నారు. భూములిచ్చిన రైతులకు వార్షికకౌలు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యమాల్లో పాల్గొన్న రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని కోరారు. రాజధాని పరిధిలోని 29 గ్రామ పంచాయతీలకు పదేళ్లుగా ఎన్నికలు నిర్వహించని కారణంగా 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో ఆయా గ్రామాల అభివృద్ధి ఆగిపోయిందని వివరించారు. అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసేలా కేంద్రంపై ఒత్తిడి పెంచాలని సీఎంను కోరారు.

మలినేనిలో మేనేజ్‌మెంట్ డే వేడుకలు


మలినేనిలో మేనేజ్‌మెంట్ డే సందర్భంగా ముఖ్యఅతిథి ఫణికుమార్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న పెరుమాళ్ళు తదితరులు

వట్టిచెరుకూరు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగావకాశాలు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫణికుమార్ సామినేని అన్నారు. పుల్లడిగుంట సమీపంలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో మేనేజ్‌మెంట్ నిపుణులు పీటర్ ఎఫ్ డ్రక్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన మేనేజ్‌మెంట్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫణికుమార్ సామినేని హాజరై విద్యార్థులతో మమేకమై మేనేజ్‌మెంట్ కోర్సులో ఉద్యోగావకాశాలను వివరించారు. కార్యక్రమంలో మలినేని విద్యాసంస్థల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు, కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు, డైరెక్టర్ వెంకటేశ్వరరావు, డీన్ ఆఫ్ అకడమిక్ ప్రొఫెసర్ కిషోర్‌బాబు, ఎంబీఏ విభాగాధిపతి కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సుస్థిరాభివృద్ధి సాధించాలి : ఏపీవో


పెదనందిపాడు, నవంబరు, 19 (ఆంధ్రజ్యోతి): మహిళలు సుస్థిరాభివృద్ధి సాధించాలని ఏపీవో సుబ్బారావు అన్నారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో మహిళా సమాఖ్య సభ్యులకు మహిళల జీవనోపాధి, సుస్థిర అభివృద్ధిపై బుధవారం శిక్షణ తరగుతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ప్రభుత్వ మహిళల ఆర్థికాభివృద్ధి మెరుగుపరిచేందుకు అనేక పథకాలు రూపొందించిందని వీటిని సద్వినియోగంచుకోవాలని సూచించారు.

డైరెక్టర్లకు సత్కారం


కూటమి ప్రభుత్వంలో నియమితులైన పలు డైరెక్టర్లను సత్కరిస్తున్న జనసేన నేతలు

తాడేపల్లి టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కూటమి ప్రభుత్వం నియమించిన తాడేపల్లిలోని పలువురు నాయకులకు రాష్ట్ర నియోజకవర్గ స్థాయిల్లో పలు శాఖల్లో డైరెక్టర్లుగా నియమించిన వారిని బుధవారం సాయంత్రం తాడేపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఏపీఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నేతలు ఘనంగా సత్కరించారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు అంబటి తిరుపతిరావు ఆధ్వర్యంలో రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ జీ.నాగేశ్వరరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, మంగళగిరి మార్కెట్ యార్డు డైరెక్టర్లు ఉయ్యాల శ్రీనివాస రావు, షేక్ దుబాయ్ మస్తాన్, మంగళగిరి శివాలయం డైరెక్టర్ తిరుమలశెట్టి మురళీకృష్ణలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్‌బాబు, మండల అధ్యక్షుడు సామల నాగేశ్వరరావు, ఎంటీఎంసీ ఉపాధ్యక్షుడు సాధు చంద్రశేఖర్, చాముండేశ్వరి, కూటమి నేతలు తోట సాంబశివరావు, పుల్లెపు భాస్కరరావు, మోహనరావు, శేషగిరి, వెంకటేశ్వరరావు, శంకర్, ప్రశాంత్, చక్రి, దినేష్, కళ్యాణ్, వెంకటేశ్వర్లు, దుర్గాబాబు, శ్రీను, బాలాజీ, మహేష్, శివజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో కుంకుమార్చన


అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న మహిళలు

వట్టిచెరుకూరు(ముట్లూరు), నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ము ట్లూరు గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక విశేష పూజా కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామి వార్లకు విశేషాభిషేకాలు, గంగా పర్వత వర్ధని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ పూజారి రాంబాబు స్వామి నిత్యపూజ, అభిషేక కార్యక్రమాలు నిర్వహి స్తుండగా బుధవారం అమ్మవారికి కుంకు మార్చన చేశారు. అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు గురువులే మార్గనిర్దేశకులు : ఎంఈవో

కాకుమాను, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మార్గనిర్దేశకులు గురువులేనని ఎంఈవో కేఎఫ్ కెన్నడీ అన్నారు. కాకుమాను ఉర్దూ పాఠశాలను బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు పనితీరు, మధ్యాహ్న భోజన పథకం గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయంగా తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని చెప్పారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన

ప్రత్తిపాడు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక సరోజిని విద్యాలయంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంలో భాగంగా బుధవారం మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలని, మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ.15వేలు ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281

రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

● ఏపీ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్



రైతులకు అన్నదాత సుఖీభవ చెక్కును అందజేస్తున్న కూటమి నాయకులు

మంగళగిరి సిటీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి పనిచేస్తుందని, ఎన్నికల హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారని ఏపీ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్ చెప్పారు. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమం మంగళగిరి మార్కెట్ యార్డు ఆవరణలో బుధవారం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు ప్రసంగాలను రైతులు ప్రత్యక్షంగా తిలకించారు. అనంతరం మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని 13,483 మంది రైతులకు మంజూరైన రూ.8 కోట్ల 97 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ అధ్యక్షతన జరిగిన సభలో రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయం ఏడాదికి అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.20 వేలు ఇస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ జబీన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారధి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ ఇబ్రహీం, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కరరావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ యర్రగుంట్ల భాగ్యారావు, పీఏసీఎస్ చైర్మన్‌లు గాదె పిచ్చిరెడ్డి, బాపయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏఎంసీ కార్యదర్శి పోటు ప్రభారాణి, ఏవో జంపని శైలజా రాణి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ ఆదేశాలతో ఎల్‌వోసీ చెక్కుల పంపిణీ

తాడేపల్లి టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు బుధవారం పట్టణంలో ఎల్‌వోసీ చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తాడేపల్లి 18వ వార్డుకు చెందిన వాడపల్లి రాకేష్‌కి రూ.50 వేలు, 19వవార్డుకు చెందిన పిట్ట శరణ్యకు రూ.2లక్షల50వేలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన నగదుకు సంబంధించి ఎల్‌వోసీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వెంకట్రావు మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరంతరం అందిస్తూ ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, అద్దంకి మురళీకృష్ణ, బండి సాంబిరెడ్డి, పోతాబత్తిన శ్రీనివాసరావు, షేక్ చాంద్ బాషా, తాడిబోయిన గోపి, చల్లా రంగయ్య, ఆచారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ నూరుశాతం పూర్తి చేయాలి : ఏపీడీవో

పెదనందిపాడు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఆధార్ కేవైసీ చేయాలని ఏపీడీవో శ్యామలాదేవి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో తాగునీటి చెరువులను గుర్తించి ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో అభివృద్ధి చేయాలని తెలిపారు, జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనిదినాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వామిరెడ్డి, ఏపీవో, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలి

గ్రామాల్లోకి వచ్చే గ్రీన్ అంబాసిడర్ చెత్త సేకరణ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఎంపీడీవో స్వామిరెడ్డి అన్నారు. మండలపరిధిలోని జీజీపాలెం, ఏబీపాలెం గ్రామాల్లో బుధవారం చెత్త సేకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను వేరుగా ఇవ్వాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం అందించిన డస్ట్‌బిన్‌లో చెత్తను నిల్వ ఉంచి పారిశుధ్య సిబ్బందికి అందిచాలని తెలిపారు. సేకరించిన చెత్తను సంపద సృష్టి కేంద్రాలకు తరలించాలని సూచించారు.

బహిరంగ ప్రకటన
మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మంగళగిరి బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... [illegible]
... DOC NO : 4218/2021, S.R.O. [illegible]
లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914

బహిరంగ ప్రకటన
మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుంటూరు-1 బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **లేటు తుళ్లూరు నాగభూషణం గారి కుమారులు తుళ్లూరు వేణుగోపాలరావు, తుళ్లూరు భాస్కరరావు గార్ల** ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియ చేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింట్ సదరు **తుళ్లూరు వేణుగోపాలరావు గారికి** ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు** : గుంటూరు డి. గుంటూరు సబ్‌డి. గోరంట్ల, గ్రామ పంచాయితీ ఏరియాలోని గోరంట్ల గ్రామ డి.నెం. 353/ఏ, య.4.74 సెంట్లు మింజుమలె మాకు హక్కు గల య.1.62 సెంట్లు, భూమిలోని పి.కి.డి. ఉడా విజయవాడ వారి లేఅవుట్ ప్లాను దాఖలా నెం. 1091 రు ప్లాటు స్థలమునకు హద్దులు. **తూర్పు** : అ.33.0 బు వెడల్పు గల రోడ్డు హద్దు అ.34-0లు, **దక్షిణం** : నెం. 1092 రు ప్లాటు స్థలం హద్దు అ.53-0లు, **పడమర** : నెం. 1098 రు ప్లాటు స్థలం హద్దు అ.34-0లు, **ఉత్తరం** : నెం. 1090 రు ప్లాటు స్థలం హద్దు అ.53-0లు. ఈ హద్దుల మధ్యగల చ.గ 200 లేక సరియగు చ.మీ. 67.23ర్ల ఖాళీ నివేశన స్థలం. ఈ ఆస్తి కి సంబంధించిన DOC No: 5401/1998, SRO. గుంటూరు.
లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914

బహిరంగ ప్రకటన
మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుంటూరు-1 బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **అహ్మద్ గారి భార్య పఠాన్ మజ్నా గారి** ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియ చేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింట్ సదరు **పఠాన్ మజ్నా గారికి** ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు : 1వ అయిటం** : గుంటూరు డి. గుంటూరు డి. ప్రస్తుతం కొరిటెపాడు సబ్‌డి. గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటీ, గుజ్జనగుండ్ల, 2వ లైను బాపతు కొరిటెపాడు గ్రామ డి.నెం. 249/బిరు, య.2-26 సెంట్లు మింజుమలె మునిసిపల్ పాత డోరు నెం. 1-2-30 రు, కొత్త డోరు నెం. 1-3-111/49 రు, అసిస్‌మెంటు నెం. 154831రు గల దారి స్థలమునకు హద్దులు. **తూర్పు** : 2వ అయిటం ఆస్తి కొంత వరకున్నూ, షేక్ లాలీబీ ఆస్తి కొంతవరకున్నూ వెరశి హద్దు అ.22లు, **దక్షిణం** : పఠాన్ అహ్మద్‌ఖాన్ గారి దారి హద్దు అ.3లు, **పడమర** : నేస్ లేగా షేక్ అబ్దుల్ ఖాదర్ గారికి విక్రయించిన ఆస్తి హద్దు అ.22లు, **ఉత్తరం** : షేక్ జాన్ బి గారి ఆస్తి హద్దు అ.3లు, యీ హద్దుల మధ్య చ.గ 5.87 లు లేక చ.మీ. 4.90 ర్లు దారి స్థలము మాత్రమే. **2వ అయిటం** : గుంటూరు డి. గుంటూరు సబ్‌డి. ప్రస్తుతం కొరిటెపాడు సబ్‌డి. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటీ, గుజ్జనగుండ్ల, 2వ లైను బాపతు కొరిటెపాడు గ్రామ డి.నెం. 249/ బి రు, య.2-26 సెంట్లు మింజుమలె మునిసిపల్ పాత డోరు నెం. 1-2-30 రు, కొత్త డోరు నెం. 1-3-111/49రు, అసిస్‌మెంట్ నెం. 154831 రు గల రేకుల యిల్లు స్థలమునకు హద్దులు. **తూర్పు** : సయ్యద్ దాదా సాహెబ్ వగైరాల ఆస్తి హద్దు అ.21-3లు, **దక్షిణం** : షేక్ లాలీబీ గారి ఆస్తి హద్దు అ.20-9లు, **పడమర** : 1వ అయిటం ఆస్తి హద్దు అ.21-3లు, **ఉత్తరం** : షేక్ జాన్ బి గారి ఆస్తి హద్దు అ.20-9లు, యీ హద్దుల మధ్య చ.గ 48.4లు లేక చ.మీ. 40.46 ర్లు స్థలము, యిందులోని రేకుల యిల్లు, ఈ ఆస్తి కి సంబంధించిన DOC No: 3321/2016, SRO. కొరిటెపాడు
లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

తెనాలి క్రైం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): తరచూ ప్రమాదాలకు నెలవుగా మారిన చెంచుపేట ప్రాంతలో వాహన ప్రమాదాల నియంత్రణకు త్రీ టౌన్ పోలీసులు బుధవారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చేపట్టిన డ్రైవ్‌లో మైనర్లు వాహనాలు నడపడం, ఇద్దరికి మించి ద్విచక్రవాహనంపై ప్రయాణించటం, సరైన పత్రాలు లేని వారిని గుర్తించినట్లు సీఐ సాంబశివరావు వెల్లడించారు. పలుచోట్ల రహదారుల ఆక్రమణలను గుర్తించి తొలగించామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు ఇవ్వవద్దని, అలా చేస్తే తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.



డాక్టర్ సుధాకర్‌ను సన్మానిస్తున్న వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్ తదితరులు

అధ్యాపకుల ఐక్యతకు వన సమారాధనలు దోహదం

● వీసీ ఆచార్య గంగాధరరావు

ఏఎన్‌యూ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయ అధ్యాపకుల ఐక్యతకు కార్తిక మాసం వనసమారాధన ఒక వేదికని ఏఎన్యూ తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కే గంగాధరరావు అన్నారు. కార్తికమాసం సందర్భంగా విశ్వవిద్యాలయం అధ్యాపక సంఘం (నూటా) ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయం అధ్యాపకుల కార్తిక వనసమారాధనలో ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటంలో అధ్యాపకుల పాత్ర కీలకమైందన్నారు. కార్యక్రమంలో తాత్కాలిక రెక్టార్ ఆచార్య ఆర్.శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, నూటా అధ్యక్షుడు ఆచార్య పి.బ్రహ్మాజీరావు, నూటా కార్యదర్శి ఆచార్య ఎం.త్రిమూర్తిరావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం నుంచి ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న అధ్యాపకులు ఆ చార్యులు చెన్నారెడ్డి, దివ్యతేజోమూర్తి, పాల్ కుమార్, రమేష్‌రాజు, డాక్టర్ పి.సుధాకర్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్యులు సురేష్‌కుమార్, వీరయ్య, ఆర్ట్స్, సైన్స్, వ్యాయామ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

● సర్పంచ్ వెలగా సాంబశివరావు

చేబ్రోలు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నారాకోడూరు గ్రామ సర్పంచ్ వెలగా సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని నారాకోడూరు జడ్పీ హైస్కూల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం మరుగుదొడ్ల వినియోగంపై ఆరోగ్య అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి మరుగుదొడ్డి సౌకర్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత గ్రామంగా నారాకోడూరు గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కన్సల్టెంట్ జోసెఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఏడుకొండలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

● సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ

చేబ్రోలు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి దండా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం చేబ్రోలులో సీఐటీయూ కార్యాలయంలో మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తిచేశారు. జనవరి 4వ తేదీన కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై విశాఖలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నూతన కమిటీ కన్వీనర్‌గా షేక్ మస్తాన్‌వలి, కో-కన్వీనర్‌గా అంజలి, కమిటీ సభ్యులుగా శివకుమారి, సుమలత, జ్ఞానకుమారి, నరసింహారావులను ఎన్నుకున్నారు.

నెహ్రూనికేతన్ వ్యవస్థాపకుడు ప్రకాశరావు మృతి

తెనాలి అర్బన్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బోసురోడ్డులో స్థాపించిన నెహ్రూనికేతన్ స్కూల్ వ్యవస్థాపకుడు డీవీ ప్రకాశరావు అనారోగ్యంతో (80) బుధవారం మృతిచెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి భార్య రంగలక్ష్మితో కలిసి 1973లో నెహ్రూనికేతన్ స్కూల్ స్థాపించారు. ఇద్దరు కుమారులు విదేశాల్లో ఉండగా, ఒక కుమారుడు మురళీకాంత్ కళాశాల, స్కూల్ బాధ్యతలు చూస్తున్నారు. ప్రకాశరావు భౌతిక కాయాన్ని పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు.

వృద్ధురాలి అదృశ్యంపై కేసు నమోదు

తెనాలి క్రైం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఐతానగర్‌కు చెందిన ఓ వృద్ధురాలు ఇంటి నుంచి అదృశ్యమైనట్లు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు వివరాల మేరకు ఐతానగర్ సాయిబాబా గుడి ప్రాంతానికి చెందిన దేశబోయిన పద్మ (65) ఈ నెల 15నుంచి కనిపించడం లేదని కుమార్తె ఫిర్యాదు చేసింది. కొంతకాలంగా తమ తల్లి అనారోగ్యంతో ఇబ్బంది పడుతోందని ఈ నెల 15 రాత్రి నుంచి కనిపించకుం డా వెళ్లిందని ఫిర్యాదులో పేర్కొంది.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్



రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి, పక్కన సబ్‌కలెక్టర్ సంజనా సింహ

కొల్లిపర, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ... పీఎం కిసాన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర పాల ఉత్పత్తిదారుల కల్యాణ మండపంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం రెండో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఏడీఏ జి.విజయబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. రైతులకు గత ప్రభుత్వం బకాయిలను చెల్లించ లేకపోవడంతో కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ బకాయిలను కూడా చెల్లించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వర్గానికి న్యాయం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ ద్వారా అమలు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి నేడు రెండో విడత నగదును జమ చేయడం హర్షనీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసం అన్నదాత సుఖీభవ ద్వారా రెండో విడత రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో స్మార్ట్ రేషన్‌కార్డులు రావడం సంతోషకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంటకాల్వలు పూడిపోవడంతో అధిక వర్షాల కారణంగా పంటలు నీటమునగటంతో రైతులు నష్టపోయారన్నారు. కూటమి ప్రభుత్వ పాలన వచ్చాక రైతు కష్టాలను, నష్టాలను గమనించిన ప్రభుత్వం నీటి సంఘాల ద్వారా పంట కాల్వలను మరమ్మతులు చేసినట్లు తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు ఏకంగా రూ.4వేలు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. కులం, మతం, వర్గం అనే తేడా లేకుండా అందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ సంజనా సింహ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రెండో విడత జమచేసిన రూ.7వేలను రైతులు సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సిద్ధార్థ, ఏవో శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీచైర్మన్ వంగా సాంబిరెడ్డి, బీజేపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త వాసుదేవనాయుడు, బీజేపీ మండల అధ్యక్షుడు మురళి, రైతు నాయకుడు ఈదర పూర్ణచంద్, రాష్ట్ర పద్మశాలి సంఘం డైరెక్టర్ జె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

● పొన్నూరు: రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఏఎంసీ చైర్‌పర్సన్ పఠాన్ రిజ్వానా అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత నిధులు జమ చెక్కును అధికారులు, పాలకులు రైతులకు పంపిణీ చేశారు. పొన్నూరు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో 21632మంది రైతులకు రూ.13.93కోట్ల రూపాయల లబ్ధి అన్నదాత సుఖీభవ ద్వారా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పీఎం కిసాన్ ద్వారా రైతులను ఆదుకుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సహకారంతో అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు నేరుగా నిధులు జమచేసి ఆదుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు, సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబురావు, కూటమి పార్టీల నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్

● డాక్టర్ కడియాల పల్లవి



మేనేజర్ మాధవిలతను సన్మానిస్తున్న డాక్టర్ ప్రియాంక, సాయి లక్కరాజు

తెనాలి అర్బన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకున్న వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని డాక్టర్ కడియాల పల్లవి చెప్పారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నెహ్రూరోడ్డులోని శాఖా గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలో రాణించాలని, ఉన్నతమైన స్థానానికి ఎదగాలని, ఇందుకు క్రమశిక్షణ తప్పనిసరి అని చెప్పారు. అయినాల మల్లేశ్వరరావు, లావణ్యసుధ చెప్పారు. కొత్తపేటలోని మహిళా బాలల గ్రంథాలయంలో బాలికలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఎస్‌బీఐ మేనేజర్ ఎ.మాధవిలత మాట్లాడుతూ, క్రమశిక్షణతో చదువుకోవడం వలనే తాను ఈ స్థాయికి చేరానని చెప్పారు. డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ, విద్యతో పాటు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని నైపుణ్యాలు పెంచుకోవాలని చెప్పారు. గ్రంథాలయ సిబ్బంది అతిథులను సన్మానించారు. సాయిలక్కరాజు, కడియాల సుజాత, బాలచంద్రమౌళి, శ్రీదేవి, శివశంకర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పొన్నూరు మండలంలో వరి కోతలు ప్రారంభం



చింతలపూడిలో వరి కోత కోస్తున్న హార్వెస్టర్

పొన్నూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు మండలంలో గత రెండురోజులుగా వరికోతలు ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని 29 గ్రామాల్లో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో 30వేల ఎకరాలలో వరి పంట సాగయింది. ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పటికీ పంటల దిగుబడిపై రైతులు ఆశాజనకంగా ఉన్నారు. మండలంలోని చింతలపూడి, ఆరమండ, దండమూడి, మామిళ్ళపల్లి తదితర గ్రామాల్లో గత రెండు రోజులుగా కంబైన్డ్ హార్వెస్టర్ ద్వారా వరి కోతలను రైతులు ప్రారంభించారు. ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉండటంతో రైతులు ముమ్మరంగా వరి కోతలను నిర్వహిస్తున్నారు. కంబైన్డ్ హార్వెస్టర్ ద్వారా కోత కోస్తే సమయం, ఖర్చు తక్కువతో పంట ఉత్పత్తులు చేతికి అందడంతో పాటు రైతులు సంప్రదాయ వరి కోతలు కాకుండా కంబైన్డ్ హార్వెస్టర్ ద్వారా పనులు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించినప్పటికీ మండలంలో నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభ కాలేదు. డిసెంబరు మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని అధికారులు చెప్పడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో 10రోజులు పైగా సమయం ఉండటంతో అప్పటివరకు ధాన్యం నిల్వ చేసుకునే సౌలభ్యం లేక రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వరి కోతల ప్రారంభమైన నేపథ్యంలో తేమశాతం ఆధారంగా ధాన్యం కొనుగోళ్ళను తక్షణమే ప్రారంభించేలా చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి: డీఈవో రేణుక



విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక

పొన్నూరు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కష్టపడి చదవాలని డీఈవో సీవీ రేణుక అన్నారు. పట్టణంలోని నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్, పచ్చలతాడిపర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను బుధవారం డీఈవో సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథక అమలును పర్యవేక్షించి నాణ్యతను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. విద్యార్థులతో ముఖాముఖి సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు కనపరిచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. విద్యతోనే ప్రగతి సాధ్యమని గుర్తించాలని సూచించారు. 100 రోజుల పాఠ్య ప్రణాళికను రూపొందించుకొని విద్యార్థులను గ్రేడ్ల విధానంలో పర్యవేక్షించాలని సూచించారు. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవోలు రాజు, కే విజయభాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

● కమిషనర్ అప్పలనాయుడు



చినరావూరు పార్కును పరిశీలిస్తున్న కమిషనర్ అప్పలనాయుడు

తెనాలి అర్బన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పార్కుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు తెలిపారు. చినరావూరు పార్కులో బుధవారం ఉదయం ఆయన పరిశీలించి సిబ్బంది పలు సూచనలు ఇచ్చారు. దెబ్బతిన్న వాకింగ్ ట్రాక్ మరమ్మతులు చేయాలని, ఆట పరికరాలు, వ్యాయామ సాధనాలు పరిశీలించి నిపుణులతో చక్కదిద్దాలని చెప్పారు. పార్కులో మూత్రశాలలను తరచూ శుభ్రం చేసి దుర్గంధం రాకుండా చూడాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం బుర్రిపాలెం రోడ్డులోని కంపోస్టు యార్డును పరిశీలించారు. జిందాల్ ప్లాంట్‌కు తరలిస్తున్న వ్యర్థాల నిల్వలపై సమీక్షించారు. త్వరితగతిన వ్యర్థాల తరలింపు పూర్తిచేయాలని హెల్త్ ఆఫీసర్ యేసుబాబును ఆదేశించారు.

డాక్టర్ పరిణామలక్ష్మి స్మారక గోల్డ్ మెడల్ ప్రదానం

తెనాలి అర్బన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): బోసురోడ్డులోని ఐఎంఏ హాలులో డాక్టర్ కొత్త పరిణామలక్ష్మి స్మారక గోల్డ్ మెడల్‌ను గుంటూరుకు చెందిన ప్రముఖ వైద్యురాలు వై.స్వప్నకు ప్రదానం చేశారు. ఐవీఎఫ్ వైద్య విధానంలో వస్తున్న అధునాతన చికిత్స విధానాలపై బుధవారం రాత్రి జరిగిన సమావేశంలో ఆమె స్మారకోపన్యాసం చేశారు. డాక్టర్ కొత్తమాసు శ్యాంప్రసాద్, పలువురు ఐఎంఏ ప్రతినిధులు పాల్గొన్నారు.



డాక్టర్ స్వప్నకు బంగారు పతకం ప్రదానం చేస్తున్న వైద్యులు

రక్తదానంపై అపోహలు విడనాడాలి

● తహసీల్దార్ గోపాలకృష్ణ

తెనాలి అర్బన్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): రక్తదానం చేయడంలో ఉన్న అపోహలు విడనాడాలని తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ చెప్పారు. ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యార్థులు రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్, విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు 35యూనిట్ల రక్తదానం చేశారు. తెనాలి ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంకు వైద్యులు రక్తం సేకరించి బ్లడ్‌బ్యాంకుకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఎంతోమంది వివిధ బ్లడ్ గ్రూపుల రక్తం అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటం లేదని, బ్లడ్ బ్యాంకుల్లో ఈ కొరత రాకుండా విరివిగా విద్యార్థులు రక్తదానం చేయాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు భాగస్వాములు కావాలని చెప్పారు. ప్రిన్సిపాల్ కె.వెంకటరమణ, రెడ్‌క్రాస్ కార్యదర్శి భానుమతి, భార్గవి, లక్ష్మీదుర్గ, జ్యోతిబసు, కల్యాణచక్రవర్తి పాల్గొన్నారు. రక్తదాతలకు తెనాలి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆధ్వర్యంలో పండ్లు, పండ్ల రసాలు అందజేశారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

పేదలకు అండగా నిలిచిన పెమ్మరాజు

● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

కొల్లిపర, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పెమ్మరాజు దుర్గాకామేశ్వరావు పేదల ప్రజలకు అండగా నిలబడిన వ్యక్తి అని, అటువంటి వ్యక్తిని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు భారతజ్యోతి పురస్కారంతో సన్మానించనున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర పాల ఉత్పత్తిదారుల కల్యాణ మండపంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుర్గాకామేశ్వరరావుకు ఈ నెల 27వ తేదీన ఉదయం 10.30 గంటలకు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో పురస్కార బహూకరణ సన్మానం జరుగుతుందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఎమ్మెల్సీ ఆలపాటి రాంజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, రైతు నాయకుడు ఈదర పూర్ణచంద్, రాష్ట్ర పద్మశాలి సంఘం డైరెక్టర్ జొన్నాదుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మురుగునీటి శుద్ధి ప్లాంటును పరిశీలిస్తున్న రీజనల్ డైరెక్టర్ హరికృష్ణ

శుద్ధి ప్లాంట్లు పట్టణానికి ఉపయోగకరం

● మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ హరికృష్ణ

తెనాలి అర్బన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో ఉత్పన్నమయ్యే మురుగునీటిని శుద్ధిచేసి పొలాలకు అందించడం కోసం శుద్ధి ప్లాంట్లు ఉపయోగమని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ ఎస్.హరికృష్ణ చెప్పారు. పూలే కాలనీ వద్ద రూ.30 కోట్లతో నిర్మించిన 10 ఎల్ఎల్‌డీ ఎస్టీపీ ప్లాంటును బుధవారం ఆయన పరిశీలించారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు, వర్షాకాలంలో మురుగు సమస్య పరిష్కరించేందుకు ప్లాంటు దోహదపడుతుందన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పొల్యూషన్ బోర్డు నిబంధనలకు అనుగుణంగా ప్లాంటు నిర్వహణ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం బుర్రిపాలెం రోడ్డులోని కంపోస్టు యార్డును సందర్శించారు. యార్డులో వ్యర్థాలను త్వరితగతిన తరలించి పూర్తిచేయాలన్నారు. కుక్కలకోసం ఏర్పాటుచేసిన శస్త్ర చికిత్సా ప్రాంగణం, వర్మీ కంపోస్టు ప్లాంటును పరిశీలించారు. కుక్కల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పబ్లిక్ హెల్త్ చీఫ్ ఇంజనీర్ బి.శ్రీనివాస్, కమిషనర్ అప్పలనాయుడు, ఎంఈ శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ ఈఈ సురేష్, డీఈ శివరామకృష్ణ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళులు



ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తెనాలి అర్బన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాలనలో బ్యాంకుల జాతీయాకరణ ప్రారంభమైందని నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు చెప్పారు. మారీసుపేటలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎంతో ధైర్యమున్న మహిళా ప్రధానిగా పేరు తెచ్చుకున్నారని, అణ్వాయుధ పరీక్షలను ధైర్యంగా నిర్వహించారని చెప్పారు. పేదరిక నిర్మూలనకు గరీబీ హఠావో కార్యక్రమం చేపట్టారని, విదేశీ దండయాత్రలను సమర్థవంతంగా తిప్పికొట్టారని చెప్పారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో సాగేందుకు ఆమె పాలన విధానాలు దోహదపడ్డాయన్నారు. పార్టీ నాయకులు పొన్నూరు శశి, గుర్రపు ద్వారకా శ్రీనివాస్, పూర్ణచంద్రరావు, శివకుమార్, శంకరరావు, స్టీవెన్‌బాబు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మాచర్ల బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **గన్నెబోయిన సాంబయ్య గారి కుమారుడు బ్రహ్మయ్య గారి** ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్రయములు ఉన్నచో 7 రోజులలోపు తెలియ చేయవలయును. ఏట్టి అభ్యంతరములు, క్రయములు రానిచో మా క్లయింట్ సదరు **గన్నెబోయిన బ్రహ్మయ్య గారికి** ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు** : పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా వెల్దుర్తి మండలంలోని కండ్లకుంట శివారు కొత్త పుల్లారెడ్డిపురం గ్రామ పంచాయితీకి చెందిన కండ్లకుంట గ్రామ కంఠం 192/1Cలో 1వ వార్డులో నాకు హక్కు కలిగి నేను నీకు దఖలు పరచి స్వాధీనపరచిన 1-25 డోరు నెంబరున్నూ 646 అసెస్మెంటు నెంబరు కలిగి స్థిరాస్తి స్థలము సదరు స్థలములో కట్టబడిన ఆర్.సి.సి. శ్లాబ్ దాబా ఇంటికి హద్దులు. **తూర్పు** : బజారు, **దక్షిణం** : గుండాల వెంకటేశ్వర్లు లోగిలి, **పడమర** : యలక అంజి లోగిలి, **ఉత్తరం** : గన్నెబోయిన వెంకట గురువులు లోగిలి. యీ హద్దుల మధ్య 1109.1 చ.అడుగులు అనగా 123.24 చ.గజములు అనగా 103.521 చ.మీ.లు గల స్థలములో యిప్పటికి సుమారు 4 సంవత్సరముల క్రిందట 533 చ.అడుగులలో కట్టబడిన ఆర్.సి.సి. శ్లాబు దాబా యిల్లు. ఈ ఆస్తి కి సంబంధించిన **DOC No: 91/2025, SRO. మాచర్ల**

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీకృష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914

నిర్యాణం



కీ॥శే॥ శ్రీ దాసరి ప్రకాశరావు, M.Sc., B.Ed., గారు
నెహ్రూనికేతన్ వ్యవస్థాపకులు, తెనాలి

నెహ్రూనికేతన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు కీ॥శే॥ శ్రీ దాసరి ప్రకాశరావు గారు
ది.19-11-2025 బుధవారం శివైక్యం చెందినారు.

అంతిమయాత్ర : ది.21-11-2025 శుక్రవారం ఉదయం 10గం॥లకు తెనాలి సాలిపేట, బిక్షావతి బజారులోని మా స్వగృహం నుండి బయలుదేరును. కావున తెలియపరచడమైనది.

అశృనయనాలతో... కుటుంబసభ్యులు మరియు
నెహ్రూనికేతన్ సిబ్బంది, 98493 97458